నేటి దినపత్రిక
సూర్య

బుధవారం
15 నవంబర్
2023
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

# పల్నాటి అపర భగీరథ

# మీకు సెల్యూట్

- ఎమ్మెల్యే పిన్నెల్లి, ఎంపి లావును కీర్తిస్తున్న పల్నాడు
- మాచర్ల అభివృద్ధిలో ఎమ్మెల్యే పిన్నెల్లి కీలక భూమిక
- జిల్లా వ్యాప్తంగా వైసిపి బలోపేతంలో తనదైన ముద్ర
- కార్యకర్తలకు పిన్నెల్లి బ్రదర్స్ ఉన్నారన్న భరోసా
- వరికెపూడిశెలను సాధించిన ఎమ్మెల్యే పిన్నెల్లి
- నేడు ప్రాజెక్టు నిర్మాణానికి సిఎం జగన్ శంఖుస్థాపన







**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా,మాచర్ల**

కాలచక్రం గిర్రున తిరుగుతోంది.పల్నాడు ప్రజల స్వప్నానికి దశాబ్దాలు పూర్తయ్యాయి.ఈ నేపథ్యంలో 60 ఏళ్ళ కలకు నేడు సాకారం లభించబోతోంది.పల్నాడు భౌగోళిక స్వరూపాన్ని మార్చివేస్తున్న నేతలు రాజకీయ రంగంలోకి దిగారు.యువత తలుచుకుంటే ఏదైనా సాధిస్తారు అన్న నానుడికి నిలువెత్తు నిదర్శనంగా నేడు యువనేతలు కనిపిస్తున్నారు.ఇప్పటికే పల్నాడు అభివృద్ధిలో కీలక భూమిక పోషించిన ఎంపిలు,ఎమ్మెల్యేలు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 70 ఏళ్ళ పల్నాడు ప్రజల కలను సాకారం చేయాలన్న లక్ష్యంలో అడుగులు వేసిన ఎంపి కృష్ణదేవరాయలు,ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుకున్న విధంగా సుధీర్ఘ నిరీక్షణకు పరిష్కారం చూపించ గలిగారు.ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వరికెపూడిశలెను సాధించకపోతే ఎన్నికల్లో పోటీ చేయన్న భీష్మ ప్రతిజ్ఞ చేసి చివరకు సాధించ కలిగారు. కాగా, చిరకాల స్వప్నంగా ఉన్న వరికెపూడిశెలకు ప్రాజెక్టు అంకురార్పనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి 15 న బుధవారం శంఖుస్థాపన చేయనున్నారు.'నాడు రాజన్న మాట ఇస్తే..నేడు జగన్న నెరవేరుస్తున్నాడు..అన్న మాటలు పల్నాట వినిపిస్తున్నాయి.“శివుని జాతాజూతం” నుంచి వస్తోన్న వరికపూడిశెల నీటితో బంజరు భూములు సైతం బంగారు భూములుగా మారబోతున్నాయి. ఇదిలావుండగా, మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో **మిగతా 3వ పేజీలో**

## నవభారత నిర్మాతలు బాలలే

### జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి
### గుంటూరులో ఘనంగా బాలల దినోత్సవం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నవభారత నిర్మాతలైన బాలలకు సంతోషకరమైన, భద్రమైన బాల్యాన్ని, మంచి విద్యను, పౌష్టికాహారాన్ని అందించటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారుమంగళవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు, జిల్లా స్థాయి బాలల దినోత్సవం వేడుకలలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి , జిల్లా ప్రజాపరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా, శాసన సభ్యులు మహమ్మద్ ముస్తఫా, మద్దాళి గిరిధర్ తో కలసి పాల్గొన్నారు. భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు జయంతి సందర్భంగా జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి వెలిగించారు. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ది **మిగతా 3వ పేజీలో**





## యువ నేతల కృషితో..

# ఆరు దశాబ్దాల కల సాకారం

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

అవును... ఇన్నేళ్ళుగా కాగితాలకే పరిమితమైన వరికపూడిసెల ఎత్తిపోతల పథకం ఇప్పుడు జగన్ చొరవతో సాకారం అవుతోంది. పనులు ఎగ్గొట్టడానికి ఏడు దారులు.. పనులు చేయడానికి ఒకటే దారి అంటారు. అంటే ఏదైనా పనిని మానేయాలి, వాయిదా వేయాలి అంటే ఆరేడు సాకులు దొరుకుతాయి. కానీ కార్యసాధకులు మాత్రం ఆ అడ్డంకులన్నీ దాటుకుని తమపని తాము పూర్తి చేసుకుని తామంటే ఏమిటో నిరూపించుకుంటారు. లోకానికి తమ సత్తాను చాటి చెబుతారు. ఇలా నిత్యం తన సత్తా చాటిచెబుతున్న ఏపీ సీఎం జగన్ వరికపూడిసెల ఎత్తి పోతల పథకం విషయంలో మరోసారి నిరూపించుకున్నారు. ఆ ప్రాజెక్టు నిర్మించే ప్రదేశం **మిగతా 3వ పేజీలో**

- హర్షం వ్యక్తం చేస్తున్న పల్నాడు ప్రజలు
- సీఎం జగన్ కు జేజేలు పలుకుతున్న పల్నాడు
- ఎంపీ లావు, ఎమ్మెల్యే పిన్నెల్లిని కీర్తిస్తున్న ప్రజలు
- నేడు వరకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి

## ఓటర్ లిస్ట్ అవకతవకలపై ఆర్ ఓ కు వినతి పత్రం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు మండలంలో ఓటర్ లిస్ట్లో అవతవకలపై మరియు ఫామ్6 ,6 నెలల నుంచి పెట్టిన ఓట్లు రాకపోవటంతో లు సరైన సమాధానం ఇవ్వకపోవడం పై తహాశీల్దార్ ఆఫీస్ నందు Ro ని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల తెదేపా అధ్యక్షుడు అత్తిమల్ల రమేష్ ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్ పెదకూరపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మక్కేన సాగర్ క్రోసూర్ మార్కెట్ మాజీ చైర్మెన్ బెల్లంకొండ రాంగోపాల్ రావు పెదకూ రపాడు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ వెల్లలచేరువు సురేష్, గోగులపాటి కోటి తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: విద్యార్థి దశ నుండి పిల్లలు దేశం పట్ల సమాజం పట్ల అంకిత భావంతో ఎదగాలని, నేటి బాలలే రేపటి పౌరులని కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అన్నారు. మంగళవారం ధూళిపాళ్ళ భాగ్యనగర్ కాలనీ నందు ఏర్పాటు చేసిన బాలల దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కార్డ్స్ సంస్థ ఏరియా డిప్యూటీ డైరెక్టర్ జి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. స్కూల్ హెడ్ మాస్టర్ కొర్రపాటి రవిశంకర్ మాట్లాడుతూ.. చాచా నెహ్రూ భారతదేశాని కి మొట్ట మొదట ప్రధానమంత్రిగా చేసిన కాలమున బాలల విద్య కోసం ఎన్నో సంస్కరణలు చేసి ప్రాథమిక విద్య కోసం గొప్ప పునాది వేశారని ఆయన అన్నారు.. కార్డ్స్ సంస్థ బాల బాటల ద్వారా పేద పిల్లల విద్య అభివృద్ధి కోసం గురుకుల పాఠశాలలకు తర్ఫీదు ని ఇచ్చి పంపించడమే గొప్ప వరమన్నారు. స్కూల్ టీచర్ మేరీ కమల మాట్లాడుతూ... చదువు ద్వారానే సమాజం లో మంచి గా ఎదగవచ్చునని పిల్లలు మంచిగా చదివి తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురా వాలని ఆమె అన్నా రు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి ప్రథ మ, ద్వితీయ బహుమతులను స్కూల్ హెడ్ మాస్టర్ చేతుల మీదుగా అందిచటం జరిగింది. ఈ కార్యక్రమ మున కు ప్రధానొపాధ్యాయురాలు పీ. శాం తకుమారి, కే. నిర్మల జ్యోతి, డీ. మేరీ కమల, బి. కుమా రి, బాల బాట ఏరియా కోఆర్డినేటర్ బి.రవి, బాల బాట డెవల ప్మెం ట్ ఆర్గనైజర్ జి. నారమ్మ, బాల బాట విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమన్వయకర్తగా కటికం అంకారావు

గురజాల, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్తగా కటకం అంకారావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా అంకారావు మాట్లాడుతూ నియోజకవర్గ సమన్వయ కర్తగా నన్ను నియమించిన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యా ణ్ కి, పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కి, కృతజ్ఞతలు తెలియజేశారు. పదవిని బాధ్యతగా స్వీకరించి, నియోజకవర్గంలో అందర్నీ కలుపుకుపోయే విధంగా, తెలుగుదేశం జనసేన అభ్యర్థిని గెలిపించుకునే దిశగా ముందుకు వెళ్తామని ఆయన తెలియజేశారు.

# కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు: దివ్వెల



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి నియోజక వర్గం అంబటి హయాంలో ఎలాంటి అభివృ ద్ధికి నోచుకోక పోవటం, ఆయన ప్రక్కన ఉన్న నాయకుల తప్పుడు సలహాలతో అన్ని సామా జిక వర్గాల వ్యక్తులపై కక్ష సాధింపు చర్యలు, తప్పుడు కేసులు నమోదుతో మంత్రి గ్రాఫ్ కనీసం కనుచూపుమేరలో పుంజుకునే అవకా శం లేదని, ఆయనకు ఘోర ఓటమి తప్పదని తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. నియోజక వర్గ పరిధిలో అంబటి రాంబాబు హయాంలో నేటికీ ఎలాంటి అభివృద్ధి కీ నోచుకోకపోవటం అంతేకా కుండా ఆయన వెటకారం తో కూడిన నొచ్చుకొనే మాటలతో ప్రధాన కాడర్ దాదాపు దూరమవ్వటంతో గ్రాఫ్ పడిపోయిందని ఆయన దుయ్య బట్టారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ.. దానికితోడు ఇటీవల విపరీతంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడటము దానిలో భాగంగా తప్పుడు కేసులు బనాయించటంతో వివిధ సామాజిక వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత మూత కట్టుకున్నా రు...కొన్ని నెలల క్రితం ధూళిపాళ్ళ లో నిరుపేదలకు ఉచిత వైద్య శిబిరం ప్రభుత్వ పాఠశాలలో సెలవదినం ఏర్పాటు చేస్తే, సదరు హెడ్ మాస్టర్ పై చర్యలు తీసుకున్నారు...అదే ధూళిపాళ్ల లో ఎస్. సి సామాజిక వర్గానికి చెందిన టి. డి.పి నాయకుడు పై సొంత చిన్నమ్మ చేత తప్పుడు కేసు బనాయించారు. సత్తెనపల్లి మున్సిపా లిటీలో కాంట్రాక్ట్ పద్దతిలో అనేక సంత్సరాల నుంచి విధులు నిర్వర్తించే కాపు సామాజిక వర్గానికి చెందిన మహిళ ను రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో బాగంగా సదరు మహిళను విధులకు హాజరు కావద్దని చెప్పిన మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఆర్య వైశ్య సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పై మద్యం కేసు పెట్టించిన మాట వాస్తవం కాదా..!? ఆది నుంచే అనేక మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులపై తప్పుడు కేసులు బనాయించిన వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బి.సి సామాజిక వర్గానికి చెందిన తెలుగు దేశం యువజన విభాగం అధ్యక్షుల వారిపై అనేక సార్లు తప్పుడు కేసులు నమోదు దాని పేరుతో వేదిపంపులకు గురి చేసిన మాట వాస్తవం కాదా...ఇలా చెప్పుకొంటూ పోతే ఒక గ్రంధం తయారు చేయవచ్చని దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. తన మాట వినకపోతే తన పార్టీ వాళ్లు అయినా తప్పుడు కేసులకు మినహాయింపు కాదని అనేక కేసుల్లో నిరూపించారు. కాబట్టి సత్తెనపల్లి నియోజకవర్గంలో అంబటి రాంబాబు ఒక వేళ టిక్కెట్ ఇస్తే ఘోర ఓటమి తప్పదని దివ్వెల శ్రీనివాసరావు అన్నారు.

## దళిత న్యాయవాది పై చెప్పుల తో దాడి చేయటం హేయమైన చర్య..!!



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: దళిత న్యాయవాది విజయ్ కుమార్ ని వైసిపి మూకలు చెప్పులతో దాడిచేయటంతో పాటు తప్పుడు కేసులు పెట్టటాన్ని హేయమైన చర్యని సత్తెనపల్లి కి చెందిన పలువురు న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. సత్తెనపల్లిలో మంగళవారం కోర్టు వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు మాట్లాడారు....నాలుగేళ్లుగా రాష్ట్రంలో దళితులు, మహిళలు న్యాయవాదుల పై దాడులు జరుగుతూనే ఉన్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఖండించకపోవడం ఏంటని ప్రశ్నించారు. డాక్టర్ సుధాకర్ తో మొదలైన దాడులు నేటికి కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాల న్యాయవాది విజయ్ కుమార్ తన వృత్తిలో భాగంగా సమాచార హక్కు చట్టం కింద సమాచారం అడిగాడాని పేర్కొన్నారు. దీనితో అధికార పార్టీ నాయకుల అవినీతి ఎక్కడ బయటపడుతు ందోనని అక్కుసుతో దాడికి పాల్పడ్డారని చెప్పారు. పోలీసు లు కూడా విచారించకుండా న్యాయవాది పై తప్పుడు కేసులు పెట్టి నిర్బంధించడం తగదన్నారు. ఈ ఘటనపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి తక్షణమే ముద్దాయిలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీలకు అతీతంగా న్యాయవాదులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, రాజ్యాంగ పరిరక్షణ వాదులు ఏకమై సంఘటన ఖండించాలని పిలుపునిచ్చారు. అనంతరం దాడికి నిరసనగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బత్తుల ఆది నారాయణ, జొన్నలగడ్డ విజయ్ కుమార్, పూజల చిన్న వెంకట కోటయ్య, దివ్వెల శ్రీనివాసరావు, బొక్కు సంగీతరావు, పోతల రవి, రాజవరపు శివ నాగేశ్వరరావు, ఉల్లం మధు, బొమ్మిశెట్టి శ్రీనివాస రావు, షేక్.నాగుల తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఘనంగా.. నెహ్రూ జన్మదిన వేడుకలు..!!



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజ్ పాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి చుక్క చంద్రపాల్ హాజరై మాట్లాడుతూ.. స్వాతంత్రం సిద్ధించిన తొలి రోజు ల్లో పేదరికం, ఆకలి, నిరుద్యోగం వంటి సమస్యలు, తిండి గింజల కోసం దిగుమతులపై పూర్తిగా ఆధారపడిన పరి స్థితి ఉందని, అప్పుడు నెహ్రూ పార్లమెంటరీ ప్రజాస్వా మ్య వ్యవస్థను ఎంచుకునేలా చేయడంలోనూ విశిష్టమైన రాజ్యా ంగాన్ని ఏర్పాటు చేయడంలో ఆయన చేసిన కృషి అసమా న్యమైనదని పేర్కొన్నారు. జ్ఞాన రాజు పాల్ మాట్లాడు తూ.. నెహ్రూ పంచవర్ష ప్రణాళికలు ద్వారా దేశాన్ని ఎంతో అభివృద్ధి జరిగేలా చేశారని, అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసి విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించినారన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాంద్ భాష, జిల్లా కార్యదర్శులు కొత్త లక్ష్మయ్య, ఆర్కే మూర్తి ,పట్టణ ఎస్సీ సెల్ గుజ్జర్లపూడి కన్నా, సేవాదళ్ మోహన్ రావు , బీసీ సెల్ మంగళ పూరి శంకర్ , మైనార్టీ విభాగం జెట్టి సెలవ శేఖర్, షేక్ హైదర్, షేక్ మస్తాన్ వలి ,అమీర్ గుజ్జర్లపూడి అబ్రహం పాల్గొన్నారు.

## వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో విజేతలుగా సెయింట్ ఆన్స్ విద్యార్థులు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: బాలల దినోత్సవం సందర్భం గా అభ్యుదయ రచయితల సంఘం గుంటూరు వారిచే నిర్వహించబడిన కథ రాయండి, కథ చెప్పండి అనే కార్యక్రమంలో భాగంగా ఈరోజు పెద్ద కూరపాడు హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. దానిలో భాగంగా కథ చెప్పండి అనే విభాగంలో (వృద్ధాశ్రమం) అనుకథ కు పెద్దకూరపాడు సెంటాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన 9వ తరగతి విద్యార్థిచేగు మోహన వెంకట ఆశ్రిత మండల స్థాయిలో ప్రధమ బహుమతి సాధించింది.అలాగే కథ రాయం డి అనే విభాగం లో జునైదా తొమ్మిదవ తరగతి కన్సోలేషన్ బహుమతి సాధించింది. బహు మతులు అందుకున్న విద్యార్థులకు హెచ్ఎం జ్యోతిసిస్టర్, సెయింట్ ఆన్స్ స్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## ఉచిత అన్నదానం



గురజాల, మేజర్ న్యూస్ : గురజాల శ్రీ పాత పాటమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రతి మంగళవారం వచ్చు భక్తులకు, వృద్ధులకు, అనాథలకు, యాచకులకు, స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా గురజాల మండలం ప్రింట్, అండ్ ఎలక్ట్రాన్ మీడియా పాత్రికేయులు పాల్గొని వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది, ఈ మంగళవారం అన్నదాన కార్యక్రమానికి సకీలా వెంకట్ రెడ్డి, గుండా సురేష్, అన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు అలరాజు, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్మైల్ ఫౌండేషన్ స్థాపించినప్పటి నుంచి స్మైల్ ఫౌండేషన్ వారు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ముఖ్యంగా కరోనా విపత్తు లో కూడా ఎంతోమంది పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిత్యవసర సరుకులు అందించారని, గురజాల శ్రీ పాత పాట అమ్మవారి తిరనాళ్లకు అమ్మవారి ఫోటోలను భక్తులకు ఉచితంగా ఇవ్వడం ప్రతి మంగళవారం వచ్చు భక్తులకి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేయడం, ఎంతో సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని, నా వంతు సహాయ సహకారాలు స్మైల్ ఫౌండేషన్ కి ఎప్పుడు ఉంటాయని ఆయన అన్నా రు.ఈ కార్యక్రమంలో స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుండా కాశీ విశ్వనాథం ఉపాధ్యక్షులు బండి రవి , చింతపల్లి కొండలు, అదేవిధంగా మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సైదా, సభ్యులు మణిదీప్, నాగేశ్వరరావు, బాలకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ భవనంలో కార్యకలాపాలు నిర్వహించాలి..!!

**తెలుగు దేశం పార్టీ డిమాండ్**




సత్తనపల్లి, మేజర్ న్యూస్: సత్తనపల్లి పట్టణ సర్వే నెంబర్ 13 లో జిల్లా పరిషత్ వారికి చెందిన మూడు ఎకరాలను ఒక ఎకరం భూమిని ప్రభుత్వా లు అనుమతితో అయ్యప్ప స్వామి గుడికి ఇవ్వడం జరిగినది. మిగిలిన రెండెకరాల భూమి ప్రస్తుతం గుంటూరు జిల్లా జిల్లా పరిషత్ వారికి చెందినదిగా ఉంది. అయితే గత ప్రభుత్వంలో 2014 నుండి 2019 వరకు ఆ స్థలంలో జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ నిర్మాణం జరిగింది. నిర్మాణం జరిగిన భవనాన్ని మంత్రి అంబటి రాంబాబు ప్రారంభించి జెడ్పి కార్యకలాపాలు నిర్వహించాలని, అదేవిధంగా సత్తెనపల్లి లో ఉన్న జిల్లా పరిషత్ స్థలాన్ని అన్యాక్రా ంతం, కబ్జాలు, ఆక్రమణలు జరక్కుండా చూడాలని తెలుగుదేశం పార్టీ నాయకులు సూచించారు. అలా జరిగితే అటువంటి చర్యలను తెలుగుదేశం పార్టీ తరపున చట్టప్రకారం న్యాయస్థానాలను ఆశ్రయించి జెడ్పి స్థలాన్ని కాపాడేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ ప్రజావేదిక లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య, న్యాయవాదులు దుగ్గినేని బాపయ్య చౌదరి అను మోలు జయరామ్ బత్తుల ఆదినారాయణ దివ్వెల శ్రీనివాసరావు బొక్క సంగీతరావు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాటి భగీరధ మీకు సెల్యూట్..

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్ళడానికి 'పిన్నెల్లి' కుటుంబం కీలక భూమిక పోషించింది.మాస్ పల్నాడు ఆధిపత్య రాజకీయాలు చోటు చేసుకున్న నేపధ్యంలో అన్నీ అంశాలను పరిగణలోకి తీసుకుని పిన్నెల్లి కుటుంబం రాజకీయ అడుగులు వేసింది.పిన్నెల్లి సుందరరామిరెడ్డి మాచర్లలో రాజకీయానికి పునాదులు వేస్తే దానిని పీక్ స్థాయిలో తీసుకెళ్ళిన ఘనత ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన తమ్ముడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డిది.అపూర్వ సహోదరులుగా పల్నాడులో ముద్ర వేసుకున్న పిన్నెల్లి బ్రదర్స్ మాస్ రాజకీయాలు చేయటంతో దిట్టలు. ప్రజలతో మమేకం అవటం దగ్గరనుంచి, కార్యకర్తలకు నేనున్నానన్న భరోసాను కల్పించడం వారితో మమేకం కావడంతో మాచర్ల నియోజక వర్గంలో తీరుగులేని నాయకల్వ లక్షనాలకు ప్రతీకగా నిలుస్తారడంలో ఏ మాత్రం సంఏహం లేదు.

**అన్న మాటను జవదాటని తమ్ముడు:**

మాచర్ల నియోజకవర్గంలో 'చిన్నన్న'గా అని ముద్దుగా పిలుచుకునే ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి అన్న మాటను జవదాటకుండా నియోజకవర్గంలోని ప్రజలను చూసుకుంటారు. ఒక వైపు అన్న పాలన సాగిస్తుంటే మరో వైపు తమ్ముడు వైసిపి పార్టీ బలోపేతం చేయడంలో నిమగ్నమవుతాడు.ఎక్కడ సమస్య ఉన్నా వేగంగా అక్కడకు వెళ్ళి పరిష్కరిస్తాడు. నియోజకవర్గంలో ఏదైనా కార్యక్రమం చేయాలంటే ప్రభుత్వ పరంగా ఎమ్మెల్యే పిన్నెల్లి చూసుకుంటూ నియోజవర్గంలో కార్యక్రమంలో విజంటవంతం చేయడంలో వ్యూహాత్మకంగా ముందుకు వెళతాడు.

**మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పిన్నెల్లి:**

2019 ఎన్నికల్లో వరికెపూడి శెలకు అన్నఈ అనుమతులు తీసుకువచ్చి శంఖుస్థాపన చేయకపోతే 2024 ఎన్నికల్లో పోటీ చేయనని ప్రతిన పూనిని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చెప్పిన మాటను నిలబెట్టుకున్నారు. 2019లో గెలిచిన తరువాత వరికపూడిశెల ప్రాజెక్టు గురించి అనేక మార్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి వివరించారు.60 ఏళ్ళుగా ఎందుకు పెండింగ్‌లో ఉంటుంది. ఆటంకాలు ఏమిటి ..అనే విషయాలును వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రంకు అనేక వినతులు వెళ్ళిన నేపధ్యంలో ఎంపి కృష్ణదేవరాయలు వరికెపూడిశెల ప్రాజెక్టు విషయాన్ని పార్లమెంటులో ప్రస్తావించడమేకాకుండా ప్రాజెక్టుకు అడ్డంకి ఉన్న రిజర్వు ఫారెస్టు భూముల గురించి వివరించారు. సుమారు 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే వరికెపూడిశెలకు అడ్డంకి ఉన్న ఆరెస్టు భూముల అడ్డంకి తొలగించారు. దీంతో ప్రాజెకుంష్ట్ర నిర్మాణానికి అడ్డంకులు లేకుండా పోయాయి. కేవలం శంఖు స్థాపనలకేపరిమితం కాకుండా ప్రాజెక్టు నిర్మాణంకు అడ్డంకి లేకుండా చేయడంలో ఎంపి సహకారంతో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట నిలబెట్టుకున్నారు.

# యువ నేతల కృషితో..
# ఆరు దశాబ్దాల కల సాకారం

(మొదటి పేజీ తరువాయి)

టైగర్ రిజర్వ్ ప్రాంతం కావడంతో కేంద్ర ప్రభుత్వం ఇన్నాళ్లుగా అనుమతులు ఇవ్వలేదు. అలాగని దాన్ని వేరేమార్గంలో చేపట్టే యోచన, చిత్తశుద్ధి పాలకులకు లేకపోవడంతో అది అక్కడే ఆగిపోయింది. అయితే ఇప్పుడు సీఎం వైఎస్ జగన్ పుణ్యాన అది వాస్తవరూపం దాలుస్తోంది. ఈ వరికపూడిసెల ఎత్తిపోతల తొలి దశ పనులను రూ.340.26 కోట్లతో చేపట్టేందుకు పల్నాడు జిల్లా మాచర్లలో సీఎం వైఎస్ జగన్ బుధవారం శంకుస్థాపన చేస్తున్నారు. తొలి దశ పనులను వేగంగా పూర్తి చేసి.. అధునాతన పైప్ ఇరిగేషన్ ద్వారా సుమారు 24,900 ఎకరాలకు నీళ్లు అందించనున్నారు. వాస్తవానికి నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 40 కి.మీ.ల ఎగువన కృష్ణా నదిలో వరికపూడిసెల వాగు కలవక ముందే.. ఆ వాగు నుంచి జలాలను ఎత్తి పోసి పల్నాడు భూములకు ఇవ్వాలన్నది ఈ ప్రాజెక్ట్ ప్రతిపాదన. అయితే ఈ పనులు టైగర్ రిజర్వ్ ఫారెస్టులో చేపట్టడానికి కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంతో ఆ ప్రతిపాదన అక్కడితో ఆగిపోయింది. అయితే సీఎం వైఎస్ జగన్ వచ్చాక ఈ పథకానికి మళ్ళీ కదలిక వచ్చింది. దీంతో గోదావరి – కృష్ణ – పెన్నా అనుసంధానం తొలి దశ పనులతోపాటు వరికపూడిసెల ఎత్తిపోతల తొలి దశ పనులను అధికారులు చేపట్టారు. వరికపూడిసెల వాగు కుడి గట్టున ఎత్తిపోతలను నిర్మించి తొలి దశలో రోజుకు 281 క్యూసెక్కుల చొప్పున 1.57 టీఎంసీలను తరలించి వెల్దుర్తి మండలంలో 24,900 ఎకరాలకు నీళ్లందించే పనులను రూ.340.26 కోట్లతో చేపట్టారు. ఈ క్రమంలో... ఈ ప్రాజెక్టుకు సంబంధించిన 4 కి.మీ.ల పొడవున పైప్ లైన్ నిర్మాణానికి 19.13 హెక్టార్ల అటవీ భూమిని కేటాయించాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖకు ప్రతిపాదనలు పంపారు. ఈ అనుమతులు రానందునే ఇన్నాళ్ళుగా ఈ ప్రాజెక్టు ఆగింది. అయితే ఇప్పుడు ఆ ఫారెస్ట్ భూమికి ప్రతిగా దుర్గి మండలంలో21 హెక్టార్ల భూమిని అటవీ శాఖకు బదలాయించి పరిహారాన్ని కూడా ప్రభుత్వం చెల్లించింది. దీంతో... ఎత్తిపోతల ద్వారా వెల్దుర్తి, ఉప్పలపాడు, గొట్టిపాళ్ల, సిరిగిరిపాడు, బొదిలవీడు, గంగులకుంట, లోయపల్లి గ్రామాల పరిధిలో 24,900 ఎకరాలకు సరఫరా చేయడానికి వీలుగా పైప్ లైన్లు వేయను న్నారు. ఆ పైపులైన్ల ద్వారా నీటిని తరలించడం వల్ల సరఫరా నష్టాలు ఉండవని ఆయకట్టుకు సమర్ధవంతంగా నీటిని అందించవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రేపు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాచర్లలో పర్యటించనున్నారు. ఉదయం 9.45 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి మాచర్ల చేరుకుంటారు. అక్కడ వరికపూడిసెల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. చెన్నకేశవ కాలనీ ఎదురుగా ఏర్పాటు చేసిన సభాస్థలి వద్ద ప్రాజెక్టు శంకు స్థాపన కార్యక్రమంలో పాల్గొని, అనంతరం బహిరంగసభలో ప్రసంగిస్తారు.

# అక్రమంగా తరలిస్తున్న 85 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న. లారీని విజిలెన్స్ అధికారులు మంగళవారం తెల్లవారు జామున నిఘా వేసి పట్టుకున్నారు. ఈ సంఘటన పల్నాడు జిల్లాలో జరిగింది. తెల్లవారు జామున పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం, కొత్త పాలెం నుండి లారీలో పిడిఎస్ బియ్యాన్ని (రేషన్) అక్రమంగా తరలిస్తున్నట్లు విజిలెన్స్ అధికారులకు సమాచారం అందింది ఈ సమాచారంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ ఎస్పీ కె.ఈశ్వర రావు పర్యవేక్షణలో విజిలెన్సు అధికారులు రాజుపాలెం మండలం " గణపవరం – కొత్త పాలెం" క్రాస్ రోడ్ వద్ద మంగళవారం తెల్లవారుజాము న నిఘా వేసి పట్టుకున్నారు లారీ ఏపీ 39 టి.జె 8599 లోడ్ తో వెళ్ళుచుండగా, సదరు వాహనమును ఆపి తనిఖీ చేశారు , ఈ తనిఖీల్లో సివిల్ సప్లయిస్



కార్పోరేషన్ ముద్రలు కలిగిన 85 బస్తాల రేషన్ బియ్యం పట్టుకున్నారు. బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గా కను గొన్నారు. లారీ డ్రైవర్–కమ్–ఓనరు షేక్ జానీబాషా ను విచారించగా, తాను నకిరికల్లు మండలం గుళ్లపల్లి కి చెందిన గాడిబోయిన రాజు చెప్పిన విధంగా, రాజుపాలెం మండలం కొత్తపాలెం చౌక ధరల దుకాణం నుండి, బియ్యం బస్తాలు లోడ్ చేసుకొని, తీసుకు వెళ్లు చున్నట్లు చెప్పాడు.. వాహనములోని 85 బస్తాలలో 42.30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఉన్నాయి బియ్యాన్ని వాహనముతో సహా స్వాధీన పరచుకున్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ వ్యాపారం చేయుచున్న, గాదిబోయిన రాజు, లారీ డ్రైవర్–కమ్–ఓనరు షేక్ జానీ బాషా, కొత్త పాలెం చౌక ధరల దుకాణం డీలర్ పై నిత్యావసర సరుకుల చట్టం క్రింద 6 ఏ కేసుతో పాటు, క్రిమినల్ కేసును కూడా నమోదు చేయవలసిందిగా సత్తెనపల్లి పౌరసరఫరాలశాఖ డిప్యూటీ తహసిల్దార్ ను విజిలెన్సు అధికారులు ఆదేశించారు.. కొత్త పాలెం చౌక ధరల దుకాణం తనిఖీ చేయగా, స్టాక్ లో వ్యత్యాసం ఉన్నట్లు కనుగొన్నారు. సదరు ఎఫ్ పి షాప్ డీలర్ వెంకట రావమ్మ పై 6 ఏ కేసుతో పాటు క్రిమినల్ కేసు కూడా నమోదు చేయవలసినదిగా స్థానిక పౌరసరఫరాలశాఖ డిప్యూటీ తహసిల్దార్ ను విజిలెన్సు అధికారులు ఆదేశించారు. ఈ తనిఖీలలో విజిలెన్సు ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాసులు రెడ్డి, తహసీల్దార్ కె. నాగ మల్లేశ్వర రావు, స్థానిక పౌరసరఫరాలశాఖ డిప్యూటీ తహసిల్దార్ , విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమానత్వ భావనతో సమస్యలు పరిష్కరిస్తున్న సీఎం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- జనుల అభివృద్ధి - సంక్షేమ రథం
- పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఏ సమస్యా లేకుండా సమసమానత్వ భావనతో.. సుఖ సంతోషాలతో.. ఆయురారోగ్యాలతో జీవించాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్ అభిమతమని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. అందుకోసమే ఆయన రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు చిత్తశుద్ధితో పూనుకున్నారనీ.. పెత్తందారులపై ఒంటరి పోరుకు సన్నద్ధమయ్యారనీ.. ఆయన వెల్లడించారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రజలందరి అభివృద్ధి సంక్షేమ రథమే జగనన్న ప్రగతి పథంగా దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని ఆయన ప్రకటించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 18న విజయవాడలో జరగనున్న జగనన్న ప్రగతి పథం ర్యాలీ పోస్టర్‌ను ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో వందల కొద్ది అలవికాని హామీలు ఇవ్వడం.. తీరా ఆ ఎన్నికల్లో గెలిచాక మేనిఫెస్టోను మాయం చేయడం.. రాజకీయ పార్టీలకు పరిపాటిగా మారిపోయిన పరిస్థితిని సమూలంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందని వ్యాఖ్యానించారు. 2019 ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేత హోదాలో రెండు పేజీలతో మేనిఫెస్టో విడుదల చేసి, ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన రోజు నుంచి గడిచిన 53 నెలల కాలంలో దానిని చిత్తశుద్ధితో అమలు చేసి మరో చరిత్ర సృష్టించారని తెలిపారు. మరే ఇతర ముఖ్యమంత్రికి సాధ్యం కాని రీతిలో ఒకే సమయంలో ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమాన్ని సమపాళ్లలో చేసి చూపిన వైయస్ జగన్ మా నాయకుడని చెప్పుకునేందుకు పార్టీ శ్రేణులంతా గర్వపడే విధంగా సుపరిపాలన అందిస్తున్నారు కనుకనే ప్రజలంతా కూడా మళ్ళీ ఈ రాష్ట్రానికి వైయస్ జగన్ మాత్రమే ముఖ్యమంత్రి కావాలని ముక్తకంఠంతో నినదిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో 18వ తేదీ నుంచి జరుగనున్న జగనన్న ప్రగతి పథం ర్యాలీ అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నట్లు లేళ్ళ అప్పిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఎంతో ప్రాముఖ్యత గల జగనన్న ప్రగతి పథం కార్యక్రమాన్ని ప్రజలందరి భాగస్వామ్యంతో జయప్రదం చేయాలని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా ఐటి విభాగ అధ్యక్షుడు మాదాసు కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, రాష్ట్ర విద్యార్థి విభాగ అధ్యక్షులు పానుగంటి చైతన్య, గుంటూరు జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు సింగు నరసింహారావు, గుంటూరు ఐటీ వింగ్ కమిటీ సభ్యులు దాసరి శ్రీకాంత్ యాదవ్, షేక్ అబ్దుల్ సలాం, డాక్టర్ నీలం సతీష్ కుమార్, మద్దు ప్రవచన బాబు, పార్టీ నాయకులు మాదాసు భాగ్యారావు, తాడేపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నవభారత నిర్మాతలు బాలలే

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యాలలో భాగంగా బాలల హక్కుల రక్షణపై రూపొందించిన ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, పౌష్టికాహారం, నిర్భంద ఉచిత విద్య అమలు తీరును సమీక్షంచటానికి ప్రతి సంవత్సరం అన్ని దేశాలలో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. బాలలు అంటే ప్రత్యేక మక్కువ కలిగిన భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా మన దేశంలో నవంబరు 14వ తేదీన బాలల దినోత్సవంను నిర్వహించుకుంటున్నామన్నారు. బాలల దినోత్సవ రోజు గ్రామస్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర , దేశ స్థాయి వరకు బాలల అభివృద్ధికి, సంక్షేమానికి అమలు చేస్తున్నకార్యక్రమాలను సమీక్షించి మరింత మెరుగ్గా అమలుకు చర్యలు తీసుకోవటం జరుగుతుం దన్నారు. దేశంలో ఇప్పటికి రక్తహీనతతో బాధపడే బాలలు 50 శాతం మంది, వయస్సుకు తగిన బరువు తక్కువుగా ఉన్న వారు 36 శాతం, శారీరక ఎదుగుదల లోపం ఉన్న వారు 33 శాతం ఉన్నారన్నారు. రాష్ట్రంలో బాలల అభివృద్ధికి అమలు చేస్తున్న కార్యక్రమాలు వలన జిల్లాలో రక్తహీనత ఉన్న పిల్లలు 2.5 శాతం, బరువు తక్కువుగా ఉన్న పిల్లలు 4.5 శాతం మంది మాత్రమే ఉన్నారన్నారు. అదే విధంగా ఐదు నుంచి 18 సంవత్సరాలు వయస్సు ఉన్న 95 శాతంకు పైగా పిల్లలు పాఠశాలలో చదువుకుంటున్నారని, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో నూరు శాతం సాధించేందుకు జిల్లా యంత్రాంగం ఉద్యమంలా కృషి చేస్తుందన్నారు. విద్య ద్వారానే కుటుంబం తద్వారా సమాజం, జిల్లా, రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని, తల్లిదండ్రులు ఐదు నుంచి 18 సంవత్సరాలు వయస్సు ఉన్న పిల్లలను తప్పకుండా పాఠశాలలకు పంపించాలన్నారు.జిల్లా ప్రజాపరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి నవభారత నిర్మాణ సారథులని , భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ బాలల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. బాలలను దేశ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు చక్కని విద్యను, పౌష్టికాహారంను అందిస్తు ప్రతి ఒక్కరి సర్వతోభివృద్ధికి కృషి చేస్తున్న మనసున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. శాసనసభ్యులు మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ నేటి బాలలే నేటి భావిభారత పౌరులని, వారికి మంచి భవిష్యత్తు అందించేందుకు భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కృషి చేశారన్నారు. శాసన సభ్యులు మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ బాలలతో భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు పిల్లలతో ఉన్న అనుబంధానికి గుర్తుగా ఆయన జయంతి రోజును బాలల దినోత్సవంగా నిర్వహించు కుంటున్నా మన్నారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్యవరప్రసాదు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ దేశంలో మతసామరస్యం, దేశ అభివృద్ధికి, పేదరిక నిర్మూలకు ఎంతగానో కృషి చేశారన్నారు. బాలలకు ఆరోగ్యంతో పాటు మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దినప్పుడే ప్రపంచస్థాయిలో దేశానికి అన్ని రంగాల్లో సుస్థిర స్థానం సాధించవచ్చని జవహర్ లాల్ నెహ్రూ బలంగా నమ్మేవారన్నారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి చందోలు విజయకుమార్ జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ విభాగం జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రగతి నివేదికను వివరించారు. కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు , మూడవ తరగతి చదువుతున్న చిన్నారి తనిష్క్ 190 దేశాల జాతీయ జెండాల ఫోటోలు చూసి గుర్తుపట్టే ప్రదర్శన అహుతులను ఆకట్టుకున్నాయి. జిల్లా నుంచి బాలల పురస్కార అవార్డుకి నామినేట్ అయిన మల్లాది సింధు రాజేశ్వరి, మల్లాది శివనందయసశ్విని, బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్ధులకు నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్ధులకు, మహిళ సేవ కార్యకర్తలకు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ప్రజాపరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా, శాసన సభ్యులు మహమ్మద్ ముస్తఫా, మద్దాళి గిరిధర్, మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్యవం ప్రసాదు, డిప్యూటీ మేయరు సజీలా జ్ఞాపికలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమాదేవి, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ ప్రమీలా, జిల్లా ప్రొబిషన్ అధికారి బీవీ సత్యనారాయణ , జిల్లా బాలల పరిరక్షణ అధికారి దుర్గా భవానీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ గారు సహకార సంఘ వ్యవస్థను బలోపేతం చేశారు: ఎమ్మెల్యే

## అచ్చంపేట కో-ఆపరేటివ్ సొసైటీలో సహకార దినోత్సవ వేడుకలు

## ఉద్యోగులకు బోనస్ అందించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో సహకార సంఘాలు అభివృద్ధి చెందుతున్నాయని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అఖిల భారత సహకార దినోత్సవం సందర్భంగా అచ్చంపేట కో ఆపరేటివ్ సొసైటీ ఆవరణలో వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సహకార దినోత్సవం సందర్భంగా సహకార జెండాను ఎగురవేశారు. అనంతరం సిబ్బందికి బోనస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం సహకార సంఘ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. కానీ జగనన్న ప్రభుత్వంలో సహకార సంఘాల అభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకున్నామన్నార. అందకే సహకార సంఘాలు అన్నదాతలకు ఉపయోగపడుతున్నా యన్నారు. ఎకరానికి రూ.20 లక్షల వరకు రుణాలు ఇచ్చే స్థాయికి సహకార సంఘాలు ఎదిగాయన్నారు. వీటితో పాటు సహకార సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు, బ్యాంకులు, సూపర్ మార్కెట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు నిర్మిస్తున్నామన్నారు. ఇవన్నీ రైతులకు ఉపయోగపడేందుకేనని చెప్పారు. రైతులు, డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలను వెంటనే చెల్లించేలా ప్రయత్నం చేస్తే సహకార సంఘాలు మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతాయన్నారు. జగనన్న పాలనలో సహకార సంఘాలు లాభాల్లో నడుస్తున్నందునే బోనస్ ఇవ్వగలుగుతున్నామన్నారు. వీటితో పాటు రైతుల కోసం తమ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి అన్నదాతలకు అండగా నిలబడుతోందన్నారు.

## కథ చెప్పండి, కథ రాయండి

### విజేతలకు బహుమతి ప్రదానం



పెదకూరపాడు మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం)ఆధ్వర్యంలో విద్యార్థులకు పెద్దకూరపాడు మండల స్థాయిలో నిర్వహించిన కథ చెప్పండి, కథ రాయండి పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బాలలదినోత్సవం సందర్భంగా ఈ రోజు పెద్దకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశాము. ఈ కార్యక్రమానికిఅరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీ నారాయణ, మండల వద్యాధికారి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి కె.శరత్ అధ్యక్త వహించారు. సెయింట్ ఆన్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యయులు సిస్టర్ జ్యోతి, కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ లలిత బాబు, పెద్దకూరపాడు జడ్‌పిహెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి.రమణ, రిటైర్డ్ టీచర్ పేరేచర్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

## నారాయణ స్కూల్‌లో చిల్డ్రన్స్ డే



మాచర్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక నారాయణ స్కూల్‌లో ఘణంగా చిల్డ్రన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ విభాగాల్లో పరీక్షలు,ఆట పాటల్లో, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి ఎజీయం లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మెట్ట మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అని, నెహ్రూ పుట్టినరోజుని జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటారు, ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




రెంటచింతల మేజర్‌న్యూస్: మండలంలోని పలు పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ తొలి ప్రధాని పండింట్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెంటచింతలలోని ఫాతిమా విద్యానికేతన్, రామకృష్ణ గురుకుల పాఠశాల, పాల్వాయి జడ్పీ తదితర పాఠశాలల్లో ఈ సందర్భంగా ప్రత్యేకకార్యక్రమాలు నిర్వహించారు. ఫాతిమా విద్యానికేతన్ లో పాఠశాల డైరెక్టర్ ఏరువ ఫాతిమా మర్రెడ్డి, ప్రధానోపాధ్యాయులు స్టెఫీ స్టార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. పాల్వాయి జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎంపీపీ దాసరి చౌడేశ్వరి పాల్గొని 15మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశపౌరులని చాచా నెహ్రూ పేర్కొన్నా రన్నారు. చాచా నెహ్రూ పిల్లలతో ఉన్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఆయన జయ ంతి సందర్భంగా ఈ ఉత్సవాన్ని ఏటా జరుపుకుంటున్నట్లు తెలిపారు. రామకృష్ణ గురుకుల పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా వైకాపా నేత పేర్ల ముత్తయ్య పాల్గొని విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కాగా స్థానికశాఖ గ్రంథాలయంలో పండిట్ నెహ్రూ జయంతి వేడుకల సందర్భం గా ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా నాయకులు గడిపర్తి శ్రీనివాసరావు, కార్యదర్శి రాయపాటి రాజ్‌కిషోర్ ప్రారంభించారు. వారోత్సవాలు భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, మహిళా సాధికారత పై కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.



## సలే అనుమతులు లేవు!!

## ఆపై ప్రభుత్వ నిర్మాణాలు ....?

యడ్లపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వంకాయలపాడు పంచాయితీలోని బోయపాలెంలో భట వృత్తి ఇనాం భూములకు సంబంధించిన సర్వే నంబర్ 4లో కొందరు పెద్దలు అనుమతులు లేకుండానే నూలు మిల్లు నిర్మించడమే కాకుండా కొంత మేర భూభాగానికి వెంచర్లు వేసి విక్రయాలు జరిపి జేబులు నింపుకున్నారని జిల్లా బోయసంక్షేమ సంఘం అధ్యక్షులు దగ్గు నరసింహారావు ఆరోపించారు. బోయపాలెంలో జరిగిన ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ చిలకలూరిపేట జమీందార్ రాజా మానురి వెంకట హనుమంతరావు 1867 వ సంవత్సరంలో వంకాయలపాడు గ్రామంలో భటవృత్తి నిమిత్తం సర్వే నంబర్ 4 లో 13 ఏకరాల 6 సెంట్లు భూమిని ఇనామ్ గా అప్పటి ఎస్టీ ట్రైబల్ బోయలకు ఇవ్వడం జరిగిందన్నారు.1956 లో యబాలేషన్ యాక్ట్ వచ్చినప్పటికీ అప్పటి కరణాలు అక్షర జ్ఞానం లేని.బోయలకు ఈ విషయం చెప్పకుండా వచ్చిన అవకాశాన్ని ఆసరాగా తీసుకుని సర్వే నంబర్ 4.కు సంబంధించిన భటవృత్తి ఇనాం రికార్డ్‌లో బోయల పేర్లు పూర్తిగా తొలగించారని తెలిపారు. బోయ భటుల పేర్లు వుండవలసిన రికార్డులలో అగ్రవర్ణాల కు చెందిన ఓ మహిళ పేరు చేర్చడం జరిగిందనితెలిపారు.25-6-1956 ఇనామ్ బి రిజిస్టర్ లో ఈ మహిళకు భర్త పేరు గానీ ఊరు పేరు గానీ లేదన్నారు. రైతు వారి. పట్టా (ఫారం 8)లో అనుభవదారుని కాలం లో వున్న పేరుకు తండ్రి పేరు ,ఊరు పేరు లేవన్నారు.ఇప్పటి వరకు ఈ భూములకు రైతు వారి టైటిల్ డీడ్ లేదని, అలాంటప్పుడు ఈ భూములకు క్రయ విక్రయాలు ఎలా జరుగుతాయి అని ప్రశ్నించారు.కాబట్టి ఇప్పటివరకు జరిగిన రిజిస్టరు అన్ని కూడా బోగస్ అని తెలిపారు. ఈ సర్వే నంబర్‌కు సంబందించి సమాచారహక్కు చట్టం2005 ప్రకారం ఏపి సిఆర్‌డిఏ, పల్నాడు జిల్లా పరిశ్రమలశాఖ,చీఫ్ కమిషనర్ ఆఫ్ సేల్ టాక్స్ అధికారులను సమాచారం కోరగా ఏపి సి ఆర్ డి ఏ అధికారులు మా కార్యాలయ రికార్డ్‌లు ప్రకారం సర్వే నంబర్ 4లో ఎటువంటి లే ఔట్‌లకు అనుమతి ఇచ్చి వుండలేదని,పల్నాడు జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు ఈ సర్వే నంబర్ లో మిల్లు నిర్మాణానికి ఎటువంటి అనుమతులు మంజూరు చేయలేదని,చీఫ్ కమిషనర్ ఆఫ్ సేల్‌టాక్స్ అధికారులు ఎటువంటి సమాచారం ఇవ్వలేదన్నారు. అధికారులు అందరూ ఇచ్చిన సర్టిఫైడ్ కాపీలు అన్ని నావద్ద పక్కాగా వున్నాయనితెలిపారు.అనుమతులు ఏమి లేకుండానే నూలు మిల్లు నిర్మాణం చేసిన యాజమాన్యం తనకున్న ఆర్థిక,రాజకీయ పలుకుబడి, అండదండలతో ఎలాంటి అనుమతులు లేకుండా నకిలీ పత్రాలతో నిర్వహణ కొనసాగిస్తున్నదన్నారు. సమాచారహక్కు చట్టం ద్వారా సేకరించిన సమాచారం తో సర్వే నంబర్ 4 లో వున్న భూమి నూలు మిల్లు యజమాని ది కాదని నూటికి నూరు శాతం భటవృత్తీ ఇనాందారులదని ఆయన తెలిపారు. పై సర్వే నంబర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సుప్రియ నులుమిల్లు యాజమాన్యం సరైన ధృవపత్రాలు కూడా ఇవ్వలేదన్న సమాచారం తనవద్ద వుందన్నారు. అంతేకాకుండా భటవృత్తి ఇనాం దారులకు కేటాయించిన భూమిని తాకట్టు పెట్టి జాతీయ బ్యాంకులలో కొన్ని కోట్ల రూపాయలు ఋణాలు పొందినట్లు సమాచారం తన వద్ద ఉందని,ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వీడి సర్వే నంబర్ 4లో వున్న భూములను స్వాధీనం చేసుకొని బోయలకు న్యాయం చేయాలని కోరారు.లేని పక్షంలో న్యాయం కోసం న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు.

# శంకర్రావు నీ సినిమా అయిపోయింది

## మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్



పెదకూరపాడు మేజర్‌న్యూస్: అచ్చంపేట మండలం కొండూరు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పులి తిరుపతి స్వామి ఇంటి వద్ద ఏర్పాటుచేసిన విలేకరు సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో తెదేపాహయంలో అభివృద్ధి ఎక్కడ అని అడుగుతున్నా నువ్వు తిరుగుతున్నావో లేదో గ్రామాల్లో ఉన్న మీ నాయకులను అడుగు వాళ్ళ ఎదురుగా ఉన్న సిమెంట్ రోడ్లు చెబుతాయి మా అభివృద్ధి గురించి వాళ్ళు పొలాలు కెళ్లే డొంక రోడ్లు చెబుతాయి మా అభివృద్ధి గురించి గ్రామాల్లో తిరుగు శంకరరావు అభివృద్ధి కనబడుతుంది.శంకర్రావు నువ్వు మీటింగ్ పెట్టిన రోడ్డు కూడా మేము వేసిందే క్రోసూరు టూ మాదిపాడు రోడ్డు వేసింది. మేము నియోజకవర్గంలో ఏ రోడ్డు వేసిన నువ్వు భాగస్వామిగా ఉన్న కంపెనీ వేస్తుంది ఆరు నెలల్లో ఆ రోడ్డు పూర్తిగా ధ్వంసం అవుతుంది ప్రజాధనం కోట్ల రూపాయలు నీ కారణంగా వ్యర్థమవుతున్నాయి దీనికి ఎం సమాధానం చెప్తావ్ శంకర్రావు అని నిలదీశారు. ఐదేళ్లలో నరుకులపాడు, ఎండ్రాయి వాగులపై వంతెన నిర్మాణాలు చేశాము నువ్వు ఎక్కడైనా ఈ ఐదేళ్లలో ఒక వంతెన కట్టావా? మేము కట్టిన వాటికి రంగు వేసుకోవడం తప్ప అని ఎద్దేవా చేశారు.అమరావతిని ప్రపంచపర్యాటక కేంద్రంగా మేము తీర్చిదిద్దితే మీరేమో పందులు తిరిగేలా తయారు చేశారు చేసిన అభివృద్ధి కూడా ధ్వంసం చేస్తున్నారన్నారు. నువ్వా శంకరుడుతో పెట్టుకున్నావు నీకు శంకరగిరి మాన్యాలు తప్పువు లోకేష్ బాబుని విమర్శించే స్థాయి నీకు లేదు రేపు మీ తుప్పురేగ కొట్టేది ఆయనే అన్నారు.జనాలు ముందు లెక్కలు చెప్తే నమ్మరు శంకర్రావు క్షేత్ర స్థాయిలో అభివృద్ధి కూడా చేసింది చూపించాలి అప్పుడే జనం నమ్ముతారు ఒక్క ఛాన్స్ పేరుతో గాల్లో గెలిచావు వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సదావర్తి భూముల గురించి కూడా మాట్లాడావు, తానేదో ఆ భూములు కొట్టేయాలనుకున్నట్టుగా మాట్లాడావు, నీ లాగానే నీకంటే ముందున్న చోట మోటానాయకులు కూడా ఫైలు పట్టుకుని తిరిగి ఇదేవిధంగా మాట్లాడారు, వారికి నీకు అప్పుడు ఇప్పుడు ఎప్పుడు ఇదే సవాలు విసురుతున్న మీలో ఎవరికైనా దమ్ము ధైర్యం ఉంటే సదావర్తి భూముల్లో ఏ తప్పు జరిగిందో నిరూపించాలని ఛాలెంజ్ చేశారు. ఈరోజైనా ధైర్యంగా చెప్పగలను, ఆరోజు తమిళనాడులో గవర్నర్‌గా ఉన్న రోశయ్య సహాయంతో అన్యాగ్రాంతానికి గురవుతున్నటువంటి సదావర్తి భూములను అన్యాక్రాంతం కాకుండా వేళానికి తీసుకువచ్చి 20కోట్ల రూపాయలు అమరేశ్వరుడికి చెందే విధంగా చేయగలిగానని గర్వంగా చెప్తానని తెలియజేశారు.

# సమన్వయంతో అభివృద్ధి పనులు పూర్తి చేయండి ఎంపీపీ టి శ్రీనివాసరావు




పెదకాకాని మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధుల కేటాయింపులో ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని అభివృద్ధి కోసం కేటాయించిన నిధులతో మండల పరిధిలోని 12 గ్రామాలలో వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తుళ్ళిమిల్లి శ్రీనివాసరావు అన్నారు మంగళవారం పెదకాకాని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం మం డల పరిషత్ అధ్యక్షులు తుళ్ళిమిల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తమ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కారం చూపాలని మండల పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు సమావేశంలో వ్యవ సాయ శాఖ విద్యాశాఖ పంచాయతీ రాజ్ ఆరోగ్య శాఖ నీటిపారుదల శాఖ గృహ నిర్మాణ శాఖ ఐసీడీఎస్ల ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో జరుగుతున్న పూర్తయిన అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత శాఖల అధికారులు సమావేశానికి వివరించారు అనంతరం మండల పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో త్రాగునీటికి ఎద్దడి లేకుండా ఆయా గ్రామాల సర్పంచులు కార్యద ర్శులు బాధ్యతలు తీసుకోవాలని గ్రామాల్లోని మంచినీటి చెరువులను నీటితో నింపుకోవాలని సూచించారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతు న్న నాడు నేడు కార్యక్రమాలను విధిగా పర్య వేక్షించాలన్నారు ముఖ్యంగా పాఠశాలలు ఆరోగ్య కేంద్రాలు పరిష్కారం పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలన్నారు కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు కామినేని శ్రీనివాసరావు జిల్లా పరిషత్ సభ్యురాలు గోళ్ళ జ్యోతి ఇన్చార్జ్ ఎంపీడీవో మల్లే శ్వరరావు మండల పరిధిలోని ఆయా గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనం తో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

తుళ్లూరు మేజర్ న్యూస్ : పుస్తక పఠనం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తుళ్లూరు మండల తాసిల్దార్ కే కళ్యాణి పేర్కొన్నారు మంగళవారం తుళ్లూరు శాఖా గ్రంథాలయంలో 56వ,జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు తుళ్లూరు మండల తహసిల్దార్ కే.కళ్యాణి విచ్చేసి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. తదుపరి పుస్తక ప్రదర్శన చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం గ్రంథాలయంలో నిర్వహించుచున్న చదవడం మాకిష్టం కార్యక్రమంలో ఎక్కువ మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనాలన్నారు.పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయాలలో లభ్యమవుతాయని యువత గ్రంథాలయాలను ఉపయోగించుకుని వివిధ రకాల పుస్తకాలను చదివితే మంచి జ్ఞానం



పెంపొందుతుంది అని అన్నారు.గ్రామంలోని విద్యార్థులందరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పుస్తక పఠనం ప్రతి ఒక్కరు అలవార్చుకోవాలని అన్నారు. విద్యార్థులు పాఠశాల అయిన తరువాత కొంత సమయం కేటాయించి గ్రంథాలయాన్ని ఉపయోగించుకున్నట్లయితే మంచి జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని తెలిపారు. తదనంతరం తుళ్లూరు శాఖా గ్రంథాలయంలో విద్యా ర్థిని విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు ఈ పోటీలకు మార్గదర్శి స్కూల్ మరియు జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు సుమారుగా 60 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, వీఆర్వో టి.రాధాకృష్ణ, మండల రిసోర్స్ పర్సన్ పి. రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తుళ్లూరు శాఖా గ్రంథాలయ అధికారి టి. గిరిధర్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు నుండి నవంబర్ 20 వరకు జరుగు 56వ, జాతీయ గ్రంథాలయ వారోత్సవా లకు విద్యా ర్థినీ విద్యార్థులు అందరూ హాజరై వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

# కారుణ్య నియామకంలో స్వీపర్ ఉద్యోగం : ఆళ్ల రామకృష్ణారెడ్డి



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : కారుణ్య నియామకం కింద నన్నే శ్రీనివాసరావు అనే యువకునికి స్వీపర్ ఉద్యోగ నియామక పత్రాన్ని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అందజేశారు. నన్నెం చిన నాగయ్య కార్పొరేషన్ కార్యాలయంలో స్వీపర్ గా విధులు నిర్వహిస్తూ గత ఏడాది జనవరి 2వ తేదీన మృతి చెందారు. దీంతో ఆయన పెద్ద కుమారుడు శ్రీనివాసరావుకు స్వీపర్ పోస్టును కేటాయిస్తూ నియమించారు. కారుణ్య నియామకం ద్వారా తనకు ఉద్యోగం నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే ఆర్కే కు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ నిర్మల్ కుమార్, అడిషనల్ కమిషనర్ హేమమాలిని, డీఈ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు జాతీయ స్థాయిలో పొన్నూరుకు కీర్తిని తీసుకురావాలి

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పాఠశాలనుంచే క్రీడల్లో రాణించటం అభినందనీయం అని, వివిధ క్రీడాంశాల్లో రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు జాతీయ పోటీలలో కూడా రాణించి పొన్నూరుకు కీర్తిని తీసుకురావాలి అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి అన్నారు. మంగళవారం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పొన్నూరు నియోగాజకవర్గ పరిధిలోని చేబ్రోలు మండలం వడ్లమూడి నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి ముందుగా పండిట్ నెహ్రూ



విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం త్రో బాల్, వాలీబాల్ క్రీడలో అండర్ -14, అండర్ -17 విభాగాలలో స్కూల్ గేమ్స్ పోటీలలో రాష్ట్ర స్థాయిలో రాణించి నేషనల్ స్కూల్ గేమ్స్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన చేబ్రోలు, శేకూరు, వెనిగండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్స్ విద్యార్థినీ విద్యార్థులకు ఏర్పాటుచేసిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో క్రీడాకారులను సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహ కులు జక్కా శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలతో క్రమశిక్షణ అలవాటు అవుతుందని, క్రమశిక్షణ, నిబద్ధతలతో ఎంచుకున్న ఏ రంగమైనా విజయం సాధ్యమని, క్రీడాకారులు రాణించి, చదువుకునే బడికి, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి కీర్తిని తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మండలనేని కోటయ్య, చేబ్రోలు మండల ఎస్.సి అధ్యక్షులు వేజెండ్ల వరప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట నాగరాజు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం



తెనాలి, మేజర్ న్యూస్ : బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని కౌన్సిలర్ మట్లపూడి సంధ్యా రాణి, హ్యాపీ వైద్యశాల చైర్మన్ డాక్టర్ పావని ప్రియాంక పేర్కొన్నారు.బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక 32వ వార్డులోని స్పెషల్ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్లపూడి సంధ్యారాణి మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూకి పిల్లలంటే ఇష్టమైనందున ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని నవంబర్ 14న బాలల దినోత్సవంగా ప్రకటించారన్నారు.డాక్టర్ పావని ప్రియాంక మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మట్లపూడి రాజేశ్వరరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం



తెనాలి, మేజర్ న్యూస్ : బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని కౌన్సిలర్ మట్లపూడి సంధ్యా రాణి, హ్యాపీ వైద్యశాల చైర్మన్ డాక్టర్ పావని ప్రియాంక పేర్కొన్నారు.బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక 32వ వార్డులోని స్పెషల్ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్లపూడి సంధ్యారాణి మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూకి పిల్లలంటే ఇష్టమైనందున ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని నవంబర్ 14న బాలల దినోత్సవంగా ప్రకటించారన్నారు.డాక్టర్ పావని ప్రియాంక మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మట్లపూడి రాజేశ్వరరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయాల ద్వారా మంచి జ్ఞానం పెంపొందుతుంది

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : గ్రంథాలయాల ద్వారా మంచి జ్ఞానం పెంపొందుతుందని విద్యార్థులందరూ క్రమం తప్పకుండా గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని ప్రొఫెసర్ జి .లలితానంద ప్రసాద్ అన్నారు .దుగ్గిరాల శాఖ గ్రంథాలయంలో. మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . నెహ్రూ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. తదుపరి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ గ్రంథాలయాల్లోని పుస్తకాల ను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అని అన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటే మంచి జ్ఞానం కలుగుతుందన్నారు. నవంబర్ 14 నుండి 20 వరకు జరిగే గ్రంథాలయ వారోత్సవాలను వారోత్సవాల ప్రాముఖ్యతను గురించి గ్రంథాలయ ఇన్చార్జి జ్యోతి వివరించారు. ఈ కార్యక్రమంలో దోస్త్ అధ్యక్షులు ఎం. గాంధీ, గద్దె రవీంద్ర, గ్రామీణ గ్రంథాలయ అధికారి ఏ. భూషయ్య ,గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## కుష్టువ్యాధిపై అపోహలు విడనాడాలి




తెనాలి, మేజర్ న్యూస్: కుష్టువ్యాధిపై అపోహలు విడనాడాలని మున్సిపల్ ఆరోగ్యాధికారిణి డాక్టర్ కారుమూరు హెలెన్ నిర్మల అన్నారు.తెనాలి పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ పారామెడికల్ అధికారి జంగం శ్యామ్ మాట్లాడుతూ స్పర్శ లేని రాగివర్ణం కలిగిన మచ్చలు ఉన్నట్లయితే వెంటనే పట్టణంలోని వైయస్సార్ ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్యాధికారిని,సిబ్బందికి తెలియజేసి తగినసలహాలు,సూచనలు తీసుకుని,ఉచితంగా మందులు పొందవలెనని అన్నారు.ఇప్పటివరకు కుష్టు వ్యాధి గురించి సమాజంలో ఎన్నో అపోహలుఉన్నాయని,అవన్నియు అవాస్తవాలని పూర్వజన్మ పాపమనియు, శాపమనియు,అటువంటి అపోహలు విడనాడాలని, ప్రస్తుతం కుష్టువ్యాధిని పూర్తిగా నయంచేయుటకు బహుళ ఔషధచికిత్స ప్రాధాన్యతతో నివారించవచ్చునని తెలిపారు.ఈకార్యక్రమంలో యుఎల్ బిఆరోగ్య విస్తరణాధికారి అందెబాలచంద్రమౌళి, ఇన్ ఛార్జ్ హెల్త్ విజిటర్ దాసరి విజయకుమారి, శానిటరీ ఇన్స్పెక్టర్ఎ.రామచంద్రరావు, ప్రసాద్, దావులూరిశ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కి ఆచూకీ ఏదీ : మొహమ్మద్ నసీర్




గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నగరంలోకి ప్రధాన రహదారిగా ఉన్న నందివెలుగు రోడ్డు బ్రిడ్జి పనులు జగన్ రెడ్డి వచ్చాక ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఒక తట్టి మట్టి కూడా వేయకపోవడంతో ప్రజలు రోజు నరకయాతన అనుభవిస్తున్నారని ప్రభుత్వ యంత్రాంగానికి అధికారులకి బుద్ధి వచ్చేలాగా బ్రిడ్జి వద్ద ఏపీ హేట్స్ జగన్ పేరుతో నిరసన తెలియజేసిన గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ నసీర్ గారు టీడీపీ నాయకులు. ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రచార ఆర్భాటం పిచ్చి పరాకాష్టకు చేరిన విధంగా కనిపిస్తుందని ఏపీ నీడ్స్ జగన్ అనే కొత్త నాటకంతో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం యంత్రాంగాన్ని ఉపయోగించుకొని ఎన్నికల ప్రచారాన్ని వినియోగించుకునే నిసిగ్గు చర్యలకు పాల్పడుతున్న జగన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న సచివాలయాల వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ అనే పోస్టర్లను అతికించి ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని ముఖ్యంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం లో ఏం చేశారో వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలని ముఖ్యంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నాలుగున్నర సంవత్సరాలుగా అన్ని పనులు నిలిచిపోయిన నందివెలుగు బ్రిడ్జి ఒక్క తట్ట మట్టి వేసిన దాకాలు లేవని ప్రజలు ఈ మార్గం గుండా వెళ్లాలంటే నరకయాతన అనుభవిస్తున్నారని జగన్ రెడ్డి ప్రచార ఆర్భాటానికి మొదలుపెట్టిన వై Ap నీడ్స్ జగన్ కి కార్యక్రమానికి వ్యతిరేకంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం లో ఏపీ హేట్స్ జగన్ పేరుతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో సమస్యలపై కార్యక్రమం చేపట్టబోతున్నామని స్థానిక ఎమ్మెల్యే ముస్తఫా పూర్తిగా డమ్మీగా మారిన పరిస్థితులు ఉన్నాయని తన వ్యాపారాల కోసం రాజకీయాల కోసం మాత్రమే తన తెలివితేటలు ఉపయోగిస్తున్నాడని ప్రజల సమస్యలు పరిష్కారం చేయకుండా విఫలమయాడని పని చేయించుకోవడం రాకపోవడం చేతగానితనం వల్ల గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడింది తన చేతకానితనాన్ని,అవినీతిని కప్పిపుచుకోడానికి ఈరోజు వారసులని తెచ్చి కొత్త నాటకాలకు తెరదీశాడని జగన్ రెడ్డి ఇప్పటికైనా అపదముపుడు ఉపన్యాసాలు ఆపాలని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నందివెలుగు బ్రిడ్జి పనులు మళ్ళీ ప్రారంభించి పూర్తిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యాల్లవుల అశోక్, జస్వంత్, నాగిరెడ్డి, శ్రీను నాయక్, రఫీ, వేములకొండ శ్రీనివాస్, జమీర్, నాగూర్ మీరా,వరలక్ష్మి, అన్వర్, ప్రభాకర్, నాయబ,నరసింహారావు, మల్లంపూడి శ్రీనివాసరావు, ఉస్మాన్, సూరే శ్రీనివాసరావు, బ్రహ్మసాని శ్రీనివాసరావు, అఫ్రోజ్, మురళి, నరేంద్ర, కొండలు,నాగరాజు, బాజీ, రతయ్య, ఖలీల్, నాయుడు మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చింతమనేని అప్పమాంబ జన్మదిన వేడుకలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల గ్రామంనకు. చెందిన చింతమనేని అప్పమా0. బ 90వ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు .కుటుంబ సభ్యులు బంధుమిత్రుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా చింతమనేని. అప్పమాంబ ను స్వగృహం నుంచి కుటుంబ సభ్యులు బంధువులు హంస పల్లకి మీద కూర్చోబెట్టి మేళ తాళాలతో ఊరేగింపు జరిపి జంపాల కళ్యాణ మండప మునకు చేరుకున్నారు. తదుపరి ప్రార్థనలతో ప్రారంభించి సాయి కీర్తనలను ఆలపించారు. కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు స్నేహితులు పుష్పగుచ్చాలను అందించి పుట్టినరోజు కేకు. ను కట్ చేయించారు. హాజరైన బంధువులు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు అప్పమాంబ ను శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు సందర్భంగా. అప్పమాంబ తమ వంతు సహాయంగా గ్రామంలో నిర్వహిస్తున్న కమ్యూనిటీ హాల్ కు ఐదు లక్షల రూపాయల చెక్కును ట్రస్ట్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ, మహిళ నాయకురాలు జంపాల కుసుమకుమారికి అందజేశారు. తదనంతరం విద్యుత్ కాంతులు నడుమ భారీ కేకును కట్ చేశారు. హాజరైన బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు విందును ఏర్పాటు చేశారు. సాయంత్రం గ్రామంలో ఆరోగ్య శిబిరమును ఏర్పాటు చేశారు .ఈ శిబిరంలో పలువురు.ను పరీక్షించి ఉచిత సలహాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో కుమారులు డాక్టర్ చింతమనేని చౌదరి చింతమనేని రామకృష్ణ కుమార్తె జంపాల రాజ్యలక్ష్మి వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ముత్యం బంధుమిత్రులు . తదితరులు పాల్గొన్నారు.

# రాజధానిలో పైపుల చోరీ...ముగ్గుని అరెస్టు , రిమాండ్

తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని అమరావతి ప్రాంతంలో పైపులను చోరీ చేసి అమ్ముకుంటున్న ముగ్గురు దొంగలను తుళ్లూరు సి ఐ ఆనందరావు నేతృత్వంలో అరెస్టు చేశారు ఈ మేరకు మంగళవారం తుళ్లూరు సిఐ ఆనందరావు పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ తుళ్ళూరు మండలంలో రాజధాని అమరావతి లో ఐరన్ వాటర్ పైపులు తస్కరించిన కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు గత కొంతకాలంగా రాజధానిలోని ఐరన్ వాటర్ పైపులు గ్యాస్ కటర్ల సాయంతో దొంగతనాలకు పాల్పుతున్న ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసినట్లు చెప్పారు గ్యాస్ కటర్ తో ఐరన్ పైపులు ముక్కలు ముక్కలుగా చేసి స్క్రాప్ క్రింది అమ్ముకుని సొమ్ముచేసుకుంటున్న ముగ్గురిని అరెస్ట్ చేసిమని అన్నారు అయినవోలు దొండపాడు ప్రాంతాల్లో ఈ చోరీ జరిగిందని మూడు లక్షల 90000 విలువగల



ఐరన్ పైపులు ముక్కలుగా చేసి అమ్ముకున్నారని తెలిపారు బి ఎస్ ఆర్ కంపెనీకి చెందిన ప్రతినిధులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు మంగళగిరి మండలం కొలనుకొండ గ్రామానికి చెందిన రామిశెట్టి కృష్ణారావు ఈ దొంగతనాలకు ప్రధాన మూల కారకుడు అని సీఐ వెల్లడించారు దుగ్గిరాల మండలం చిలుమూరు గ్రామానికి చెందిన గ్యాస్ కట్టర్ షేక్ ఫిరోజ్తో పాటు తాడేపల్లి మండలం పూల మార్కెట్ కు చెందిన బా రెడ్డి రామిరెడ్డి స్క్రాప్ కొనుగోలు చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు చెడు వ్యసనాలకు అలవాటు పడి ...వీళ్ళందరూ ఈ దొంగతనాలకు పాల్పడినట్టు వెల్లడించారు ఈ కేసుకు సంబం ధించి మరి కొంతమంది పరారీలో ఉన్నట్టు తెలిపారు వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని అన్నారు చోరీ కేసును చాకచక్యంగా వ్యవహ రించి దొంగలను పట్టుకొని త్వరి తన కేసు ఛేదించిన ఎస్సై సోమేశ్వరరావు కానిస్టేబుల్ మహేష్ అంకమ్మరావులను సిఐ అభినందించారు

# సరైన విద్యతో మాత్రమే ఉన్నత సమాజ నిర్మాణం సాధ్యం : డా.యన్.మంగాదేవి



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: సరైన విద్యతో మాత్రమే ఉన్నత సమాజాన్ని నిర్మించడం సాధ్యమని, బాలలను పరిపూర్ణ వ్యక్తులుగా తీర్చిదిద్ది జాతి నిర్మాణానికి వారధులుగా నిలవవలసిన భాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని బాలకుటీర్ వ్యవస్థాపకురాలు డా.మంగాదేవి అన్నారు. శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్, చేతన, చౌడవరంలో బాలల దినోత్సవ వేడు కలు మంగళవారం ఘనంగా జరిగా యి. ఈ సందర్భంగా డా.మంగాదేవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను నేర్పు కుని, జాతి గర్వించే స్థాయికి ఎదగా లని ఆకాంక్షించారు. సంస్థ సి.ఏ.ఓ. దుర్గారఘురామ్ మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకొని,చాచా నెహ్రూ కలలు గన్న సమున్నత భారతావనిని నిర్మించడంలో కృషి చేయాలని కోరారు. "ప్రగతి పథంలో స్వతంత్ర భరతదేశం" అనే అంశాన్ని ప్రతిబింబిస్తూ పలు కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఉపాధ్యాయులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో చేతన కార్యనిర్వాహకురాలు మరుద్వతి, ప్రిన్సిపల్స్ యం.డి. నస్రీన్, లక్ష్మీప్రసన్న, మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకాని శివాలయంలో భక్తుల సందండి

పెదకాకాని మేజర్ న్యూస్ : పరమశివునికి అత్యంత ప్రీతికర కార్తీకమాసము మొదటి రోజు పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము లో మంగళవారము వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద భక్తులు పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగణములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు నిర్వహించినారు. అనంతరము శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ అధికారులు, పాలకమండలి వారు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ లైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము త్వరితగతిన అయ్యే విధముగా క్యూలైనులు నడిపారు. కార్తీక మాసము తొలి రోజు భక్తుల రాకతో ఆలయములో కార్తీకమాస సందండి నెలకొంది. కార్తీకమాస



సాయం సంధ్య వేళ అర్చకస్వాములు ప్రత్యేక పూజలు అనంతరము కార్తీక ఆకాశ దీపమును ఏర్పాటు చేసినారు. ఆలయ పాలకమండలి సభ్యులు శ్రీ గుమళ్ళ వెంకటరావు కార్తీకమాస మొదటి రోజు నిత్య అన్నప్రసాద వితరణకు రూ. 8,000/-లు విరాళములు అందించారు. అన్నదాన కార్యక్రమములో దాత కుటుంబ సభ్యులు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. కార్తీక మాస పర్వది నముల నందు పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి క్షేత్రమున కు విచ్చేసి శ్రీ స్వామి వారిని అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించు కొని ఆలయ ప్రాంగణములో కార్తీకమాస దీపారాధనలు చేసు కొని శ్రీస్వామి వారికి అభిషేకములు జరిపించుకొనవల సినదిగా దేవస్థాన సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి యన్.శ్రీనివాసరెడ్డి, ధర్మకర్త లమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకమండలి సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

# ఆరోగ్యశ్రీ పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం: ప్రత్తిపాటి



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చి రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను కూడా కొనసాగించలేని దిక్కుమాలిన స్థితిలో జగన్ ప్రభుత్వం ఉందని ఆయన మండిపడ్డారు. అధికారంలోకి వచ్చింది మొదలు ఒక వ్యూహం ప్రకారం దెబ్బతీస్తూ వస్తోన్న ఆరోగ్యశ్రీ పథకం అమలే అందుకు నిదర్శనం అన్నారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. ఏపీకి జగనే ఎందుకు కావాలంటూ ప్రచారాన్ని ఊదరగొడుతూ వైద్య ఆరోగ్య సేవల రూపురేఖలు మార్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో చూస్తే పెండింగ్ బకాయిలతో పాటు ఇతర డిమాండ్లు నెరవేర్చకపోతే ఈనెల 27నుంచి రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ సేవలు బంద్ చేస్తామని ప్రైవేటు ఆస్పత్రులు అల్టిమేటం జారీ చేశాయని తెలిపారు. వెయ్యి కోట్ల రూపాయల వరకు బకాయిలు పేరుకుని పోతే వాళ్లు మాత్రం ఏం చేస్తారు? అడిగారు, బ్రతిమాలారు, చివరకు విధి లేని పరిస్థితుల్లో సేవలు నిలిపివేస్తామని హెచ్చరిక పంపారని అభిప్రాయపడ్డారు. ఆరోగ్యశ్రీ విషయంలో ఇలా జరగడం ఇదే మొదటి సారి కాదు. 4నెలల వ్యవధిలో 2సార్లు సేవలు నిలిపివేస్తామంటూ ప్రైవేటు ఆస్పత్రులు నోటీసులు ఇచ్చాయి. నెలల తరబడి బిల్లులు చెల్లించడం లేదు. ఆన్‌లైన్ సీఎఫ్ఎంఎస్ లో అప్‌లోడ్ చేసినా ఒక్క బిల్లుకు కూడా మోక్షం లభించడం లేదన్నారు. పేదల పక్షపాతిని అని చెప్పుకునే జగన్ రెడ్డి పాలనలో ఆరోగ్య శ్రీ ట్రస్ట్ ఇంతటి సంక్షోభంలో చిక్కుకుపోవడానికి కారణం ఎవరు? పేరుకు మాత్రం రూ. 1000 ఖర్చు దాటే ప్రతి అనారోగ్యాన్ని ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చామని ఆర్భాటపు ప్రకటనలు చేస్తారు. ఆ పరిధిలోకి వచ్చే వ్యాధుల సంఖ్య పెంచామంటారు. కానీ క్షేత్రస్థాయిలో ఆస్పత్రులకు వెళ్లినప్పుడు కనీసం చికిత్సలు లభించనప్పుడు మీరు ఏం చేసి ఏం లాభమని? ప్రత్తిపాటి అన్నారు. జగన్ ప్రభుత్వం వేధింపులకు భయపడి ప్రైవేటు ఆస్పత్రులు అసలు బకాయిలెంతో కూడా బయటకు చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. కొంతకాలంగా తరచు ఆస్పత్రులకు పేరుకు పోతున్న బకాయిలు, వాటిపట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే అసలు ఆరోగ్యశ్రీని కొనసాగించే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఉందా? లేదా? అన్న అనుమానం కలుగుతోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ వ్యక్తిగత ప్రచారం, పార్టీ వందిమాగాదులకు దోచిపెడుతున్న వందల కోట్లలో కాస్తంత దోపిడీ తగ్గించుకున్నా ఆరోగ్యశ్రీ బిల్లులు ఎప్పటికప్పుడు కట్టేయొచ్చు కదా? ఇలాంటి పరిస్థితులు ఉంటే ప్రైవేటు ఆస్పత్రుల నుంచి మెరుగైన వైద్య సేవలు ఎలా లభిస్తాయి? అని ప్రశ్నించారు. ఈ పరిణామాల్లో వైద్యం అందక ఏ ఒక్క పేదవాడి ప్రాణానికి ఆపద వాటిల్లిన అవి జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్యలుగా భావించాల్సి వస్తుందన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



ఈపూరు మేజర్‌న్యూస్: మండలంలోని ఈపూరు ముప్పాళ్ళలోని గ్రంథాలయాలలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ ప్రారంభవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి తుర్లపాటి చౌడయ్య, ఈపూరు ముప్పాళ్ళ సర్పంచులు పి.చెంచయ్య, డి.జయలక్ష్మి, ఈపూరు సొసైటీ అధ్యక్షులు బొల్లా రాధాకృష్ణ పాల్గొన్నారు. తొలుత బాలల దినోత్సవం పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం జడ్పిటిసి మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు పుస్తక పఠను అలవాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులు జి శ్రీనివాసరావు,కే నాగలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో కార్తిక మాసం ప్రత్యేక పూజలు



రెంటచింతల మేజర్‌న్యూస్: హిందూ సంప్రదాయంలో మహిమాన్విత మాసంగా భావించే కార్తీక మాసం మంగళవారం నుంచి ప్రారంభం కావడంతో మండలంలోని శివాలయాలు, వైష్ణవ ఆలయాల్లో కార్తిక సవ్వడి నెలకొంది. తెల్లవారక ముందే శివాలయాల్లో ప్రత్యేకపూజలు, హోమాలు మొదలయ్యాయి. శివ కేశవుల అద్వైతాన్ని,అభేద స్వరూపాన్ని స్ఫూరింపజేసే ఈ మాసం వివిధ వ్రతాలకు శుభప్రదం కావడంతో ధార్మిక యోచనలున్నవారు శివ కేశవులకు ప్రీతిపాత్రమైన నోములు,పూజలు చేస్తే జన్మాంతర పాపాలు తొలగిపోతాయన్నది నమ్మిక. మండల పరిధిలోని ప్రాచీన శైవ క్షేత్రమైన సత్రశాలలో భక్తులు సమీప పవిత్ర కృష్ణా నదిలో కార్తీక స్నానాలాచరించి దీపారాధనలు చేశారు. అనంతరం గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జునుని ఆలయంలో మల్లికార్జున స్వామిని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రెంటచింతల లోని శివాలయం, రెంటాల, తుమ్మకోటలో ఉన్న వైష్ణవాలయాల్లో భక్తుల రాకతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శివాలయాలన్నీ దీపాలంకరణలతో శోభాయ మానంగా వెలుగుందుతూ కొత్త కాంతులతో కార్తిక శోభ సంతరించుకున్నాయి.

## సత్రశాలలో అన్నదాన కార్యక్రమం

రెంటచింతల మేజర్‌న్యూస్: పల్నాట పురాతన పుణ్యక్షేత్రం సత్రశాలలో కార్తీక మాసం సందర్భంగా 30రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బద్దూరి బ్రహ్మారెడ్డి తెలిపారు. మంగళవారం ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాలుగేళ్లుగా కార్యక్రమాన్ని భక్తుల ఆర్థిక సహకారంతో కోనవస్తున్నట్లు వెల్లడించారు. మంచికల్లు కోలాట బృందం భక్తులకు స్వాగతం పలికింది అన్నదానం కార్యక్రమంలో పలు గ్రామాల నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు



దాచేపల్లి, మేజర్‌న్యూస్: మాజీ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ 134వ జయంతి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కారాలపాటి జాని మాట్లా డుతూ 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్రం రాగానే జవహర్లాల్ నెహ్రూ తొలి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించటం జరిగిందన్నారు.20వ శతాబ్దపు ఉత్తమ రాజకీయ వేత్తగా ప్రపంచ దేశాల చరిత్ర గమనాన్ని ముందుగానే అంచనా వేసిన దూర దృష్టి గల నేత అన్నారు. భారతదేశానికి అత్యధిక కాలం ప్రధానమంత్రిగా 16 సంవత్సరాల 286 రోజులు మన దేశ ప్రధానిగా పనిచేసిన నెహ్రూ ఆధునిక నవభారత నిర్మాత ప్రజాస్వామ్య సామ్యవాదాన్ని మనదేశంలో ప్రవేశపెట్టిన మేధావి అన్నారు.

## సీఎం బహిరంగ సభకు బారీ బందోబస్తు



మాచర్ల రూరల్, మేజర్‌న్యూస్: మాచర్ల పట్టణంలో బుధవారం జరగనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనకు పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు 2వేల మంది పోలీస్ సిబ్బంది మంగళవారం నాటికే మాచర్లకు చేరుకున్నారు. మంగళవారం ఉదయం నాటికి సభాస్థలి, హెలిపాడ్ ప్రదేశాలను పూర్తిగా పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకోని పర్యవేక్షిస్తున్నారు. ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తు చర్యలు తీసుకుంటున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై సమిష్టి పోరాటం చేద్దాం

### -యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు



దాచేపల్లి మేజర్ న్యూస్: ఉపాధ్యాయుల సమస్యలపై సమిష్టిగా పోరాటం చేద్దామని జిల్లా కార్యదర్శి వట్టపు నాగేశ్వరావు అన్నారు. బుధవారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో కార్యవర్గం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరావు మాట్లాడుతూ మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులు హెల్త్ కార్డులు పొందిన సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. 2013 లో మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసినప్పటినుండి వారి సమస్యల పరిష్కారానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, యుటిఎఫ్ యూనియన్ నేతలు కృషి చేస్తూనే ఉన్నారన్నారు. అదేవిధంగా 010 జీతాలు, సిపిఎస్, కారుణ్య నియామకాలు మొదలైన సమస్యలు ఉన్నాయన్నారు. మోడల్ స్కూల్స్ టీచర్స్ యూనియన్‌తో కలసి వాటి పరిష్కారానికి నాయకత్వం కృషి చేస్తుందని తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్‌కుమార్,కోశాధికారి వి.వెంకట్రావు, సీనియర్ నాయకులు జి.శాంతరావు, మస్తాన్‌వలి, మోజేష్, వెంకటేశ్వర్లు నాగూల్ మీరా, కొండలు, సుధాకర్ రెడ్డి,సాగర్ బాబు, వేణుగోపాలరావులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో యువకున్ని మృతి

సత్తెనపల్లి, మేజర్‌న్యూస్ మండలంలోని వెన్నాదేవి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనంపై వెళుతున్న యువకుడిని ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు సత్తెనపల్లి పట్టణానికి చెందిన వాసా శ్రీనుగా (22) గుర్తించారు.పట్టణం నుండి అంచులవారిపాలెం గ్రామానికి ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు శ్రీను తన తల్లితో కలిసి బయలుదేరాడు. అకస్మాత్తుగా పిడుగురాళ్ల వైపు నుండి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో శ్రీను మృతి చెందాడు తల్లికి స్వల్పంగా గాయాలయ్యాయి కళ్ళముందే కొడుకు మృతి చెందిన పట్ల తల్లి భోరున విలపించింది. శ్రీను మృత దేహాన్ని అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## పులి పూర్ణచంద్రరావు సేవలు పార్టీకి మరువలేనివి

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి



పెదకూరపాడు మేజర్‌న్యూస్:అచ్చంపేట మండలం కొండూరు గ్రామ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పులి తిరుపతి స్వామి తాతగారు గ్రామ మాజీ సర్పంచ్ పులి పూర్ణచంద్రరావు స్వర్గస్తులైనారు. కొండూరు నిండుజర్ల గ్రామపంచాయతీకి 14సంవత్సరాలు సర్పంచిగా సుదీర్ఘ సేవలందించి తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందించి మండల వ్యవస్థీకరణలో మొట్టమొదటిసారిగా అచ్చంపేట మండల అధ్యక్షులుగా దొరెడ్ల రాజేశ్వరిని అధ్యక్షులుగా చేయుటలో కీలకపాత్ర నిర్వహించిన పులి పూర్ణచంద్రరావు అని పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల తెదేపా అధ్యక్షుడు నందిగామ ఆశీర్వాదం తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## గామాలపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకంటే కార్యక్రమం

దాచేపల్లి మేజర్‌న్యూస్ దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జంగా సురేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా దాచేపల్లి జడ్పిటిసి మూలగుండ్ల కృష్ణకుమారి ప్రకాష్ రెడ్డి ఎంపీపీ కటికం జయశ్రీ బ్రహ్మనాయుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామానికి ఏ పథకం ద్వారా ఎంత నిధులు వచ్చాయా తెలిపే బోర్డును సచివాలయంలో ఆవిష్కరించారు. జెడ్పిటిసి మూలగొండ్ల కృష్ణకుమారి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలపాడు ఒక్క గ్రామానికి ఈ నాలుగు సంవత్సరాలలో నిధులు కానీ సంక్షేమ పథకాలు కానీ పింఛన్ రూపంలో కానీ 25కోట్ల రూపాయలు గ్రామానికి వచ్చినట్లు ఆ నిధులు తీసుకురావడంలో శాసనమండలి ప్రభుత్వ విప్ బీసీ సెల్ అధ్యక్షులు జంగా కృష్ణమూర్తి కృషి ఉందని అన్నారు. ఈ సంక్షేమ పథకాలు ఇలా అమలు కావాలన్నా రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నజగన్ అవసరం ఉందని ఆయన అన్నారు. గ్రామ సర్పంచ్ జంగా సురేష్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను వందకు వంద శాతం నెరవేర్చారని రాష్ట్ర అప్పుల్లో ఉన్నా చెప్పిన టైంకి బటన్ నొక్కి అకౌంట్లో



డబ్బులు వేసేవారని కరోనా సమయంలో కూడా ఎన్నో దేశాలు అతలాకుతలమైన మన ముఖ్యమంత్రి అన్ని సంక్షేమ పథకాలను అమలు చేశారని ఇంకా గ్రామంలో ఏదైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని అర్హత ఉండి సంక్షేమ పథకాలు రాకుండా ఉంటే వాళ్లు మళ్లీ పెట్టుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆదాము సాహెబ్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## లలితకళా ఉత్సవ పోటీలకు కోసం బాల కుటీర్ ఆహ్వానం

గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: లలిత కళలను ప్రోత్సహించడం కోసం బాల కుటీర్ గత 28 సంవత్సరాలుగా సంస్థ వ్యవస్థాపకులలో ఒకరైన గరిగె ప్రభావతి స్మృతి దినోత్సవ సందర్భంగా డిసెంబర్10వ తేదీన లలిత కళా ఉత్సవాన్ని నిర్వహిస్తోందని మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొంది.వివిధ లలిత కళల్లో ప్రతిభావంతులైన బాలలకు "ప్రతిభా పల్లవం" పురస్కారాన్ని, బాల సాహితీ సృజనకర్తలకు "మంగాదేవి బాలసాహిత్య పురస్కారాన్ని", సాహిత్య రంగానికి విశేష సేవ లందిస్తున్న మహిళలకు "మాలతీ ప్రమదా సాహితీ పురస్కారాన్ని" అందజేసి సత్కరిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా బాలల సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించడానికి రాష్ట్రస్థాయిలో వివిధ పోటీలను నిర్వహిస్తోందని వెల్లడించారు. విద్యార్థులను, గురువులను ఆయా పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించవలసినదిగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బాల కుటీర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ మంగాదేవి విజ్ఞప్తి చేశారు. పోటీలు సంగీతంలో వ్యక్తిగతంగాను, బృంద గానాల రూపంలోనూ ఉంటాయని, వాటితో పాటు చిత్రలేఖనం, కథా రచన, కవితా రచన, లేఖా రచనలలో కూడా పోటీలు ఉంటాయని ఆమె తెలిపారు. విజేతలందరికి సర్వోత్తమ, విశిష్టోత్తమ, ఉత్తమ వ్యక్తిగత బహుమతులు ఉంటాయని, బృందగానాల పోటీలలో సర్వోత్తమ, విశిష్టోత్తమ, ఉత్తమ స్థానాలలో నిలిచిన బృందాలకు బహుమతుల క్రింద ఒక్కొక్క బృందానికి 5 వేలు, 4వేలు, 3 వేల రూపాయల బహుమతులు అందజేస్తామన్నరు.గురువులకు 4 వేలు, 3 వేలు, 2 వేల రూపాయల బహుమతులు ఉంటాయని ఆమె తెలిపారు. పోటీదారులు ఆన్లైన్ లో మాత్రమే రిజిస్టరు చేసుకోవలసి ఉంటుందని,వారు ప్రధానోపాధ్యాయుల నుండి ధృవీకరణ పత్రాలను తెచ్చుకోవాలన్నారు.నవంబరు 25, డిసెంబర్ 10 తేదీలలో నిర్వహించబడే వివిధ పోటీల వివరాలను శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్, మూడవ లైన్,శ్యామల నగర్, గుంటూరు నుండి ఈ క్రింది తెలుపబడిన నెంబర్లలో 0863 2232405, 9390115480, 7729967589, 8121590409 ఫోన్ చేసి వివరాలు పొందవచ్చని డా. మంగాదేవి తెలిపారు.

## వేజెండ్లలో గ్రంథాలయ వారోత్సవాలు



చేబ్రోలు, మేజర్ న్యూస్ : చేబ్రోలు మండలం వేజెండ్ల శాఖ గ్రంథాలయంలో మంగళవారం 56వ గ్రంధాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. .ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా వేజెండ్ల గ్రామ సర్పంచ్ జువ్వ వీరస్వామి, రిటైర్డ్ హిందూ కాలేజీ ప్రిన్సిపాల్ తాడి బోయిననాగేశ్వరావు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులకు బాలల దినోత్సవం ఆవశ్యకత గురించి వివరించారు. గ్రంథాలయాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి డి. శివ నాగేశ్వరావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు ..

## రోటరీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు



మంగళగిరి, మేజర్ న్యూస్: బాలల దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి వారిచే స్థానిక సికె హై స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. లక్ష రూపాయల విలువచేసే 8 అధునాతనమైన గ్రీన్ బోర్డ్స్ ను హై స్కూల్ కి రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి వారు బహుకరించగా, ముఖ్య అతిధిగా విచ్చేసిన పిడిజి అన్నే రత్నప్రభాకర్ గ్రీన్ బోర్డ్స్ ని ఆవిష్కరించారు. సికే హై స్కూల్ పాలకమండలి అధ్యక్షులు చింతక్రింది కనకయ్య అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రీన్ బోర్డ్స్ని ఇవ్వటం పాఠశాల విద్యార్థులకు చాలా ఉపయోగకరమని కొనియాడుతూ హై స్కూల్ పాలక వర్గం వారు రోటరీ క్లబ్ కు కృతజ్ఞతలు తెలియచేసారు. రత్నప్రభాకర్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఎంత చెప్పిన తక్కువేనని కొనియాడరు. అధునాతనమైన గ్రీన్ బోర్డ్స్ తమకు బాగా చదువుకోవటానికి ఉపయోగపడతాయని హై స్కూల్ విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ పాలకవర్గ సభ్యులు దామర్ల కుబేర స్వామి, ఇసునూరు చంద్ర మోహన్, చింతక్రింది కల్యాణ్ చక్రవర్తి, డీన్ దామర్ల వెంకట నరసింహం, రోటరీ క్లబ్ అధ్యక్షులు అందె రేవంత్, కార్యదర్శి గాజుల శ్రీనివాసరావు కోశాధికారి నూతలపాటి వెంకటేశ్వరరావు చార్టర్ ప్రెసిడెంట్ ఇసునూరు అనిల్ చక్రవర్తి, డైరెక్టర్లు అందె మురళి మోహన్ రావు, శ్రీభాష్యం రంఘనాథ్, ప్రగడ రాజశేఖర్, బట్టు వెంకటేశ్వరరావు బిక్షరావు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలి : ధూళిపాళ్ళ నరేంద్ర



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: వైకాపా నాయకుల దాష్టికాలు, దోపిడీ, అరాచక పాలన అంతమొందించడానికి వైసిపి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే వరకు టిడిపి జనసేన సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర టిడిపి సీనియర్ నాయకులు, సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పిలుపునిచ్చారు. పొన్నూరు మండలం చింతలపూడి గ్రామంలోని కళ్యాణమండపంలో మంగళవారం ఏర్పాటు చేసిన పొన్నూరు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, జనసేన రాష్ట్ర కార్యదర్శి, పొన్నూరు నియోజకవర్గ జనసేన కోఆర్డినేటర్ వడ్రాణం మార్కండేయ బాబు అధ్యక్షత వహించారు. సమావేశంలో కేంద్రం కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన అంతం చేయటం కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముందడుగు వేశారని, అధికారం అంటే పేద ప్రజలకు మేలు చేయడమే కోసమే కానీ ప్రతిపక్షాలపై పక్ష సాధింపు చర్యలు చేయటం కాదన్నారు .ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కార్యక్రమాల కోసం ప్రజలను కలవడం కోసం వైజాగ్ వెళ్తుంటే ప్రభుత్వం అడుగు అడుగున అడ్డంకులు సృష్టించడమే కాకుండా ఆయనను అడ్డుకున్నారని విమర్శిం చారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పై కేసులు పెడుతూ వేధించ డమే కాకుండా టిడిపి కార్యాలయం పై దాడి చేశారని దుయ్యబట్టారు. వైకాపా అరాచకలను అం తం పలికేందుకే రెండు పార్టీలు బాధ్యతను భుజా న ఎత్తుకొని ప్రజా పక్షాన పోరాటం చేస్తామని పేర్కొన్నారు . గ్రామస్థాయి నుంచి రెండు పార్టీలు కలిసి సమన్వయంతో పనిచేయటమే లక్ష్యంగా ఉమ్మడి కార్యాచరణతో అన్నదమ్ముల మాదిరి కలిసి పోరాడుతామని స్పష్టం చేశారు. వైకాపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని టిడిపి జనసేన కలిసి అడుగులు వేస్తే మనల్ని ఆపే శక్తి ఎవరికీ లేదని ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ తెలియజేశారు. జనసేన పార్టీ అధినేత నిర్ణయమే శిరోధార్యం... జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగు తున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కలిసి పని చేయాలని జనసేన, టిడిపి నిర్ణయించుకున్నాయని పార్టీ అధినేత నిర్ణయమే మాకు శిరోధార్యమని తెలియజేశారు. రాష్ట్ర రక్షణ కోసం ఎక్కువ తక్కువ అనే ఇగోలు వదిలిపెట్టి ఉమ్మడి కార్యాచరణతో కలిసి ముందుకు సాగుదాం.. అని కార్యకర్తలకు సూచించారు. పొన్నూరు నియోజకవర్గంలో గత నాలుగున్నర ఏళ్లుగా అభివృద్ధి నిలిచిపోయి అరాచకాలు సాగుతున్నాయని రానున్న ఎన్నికలలో సైకో పాలన పోయి.. సంకీర్ణ పాలన వచ్చేలా టిడిపి జనసేన కలిసి పోరాటం చేస్తాయని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త వడ్రానం మార్కండేయులు మాట్లాడుతూ రాక్షస పాలన నుండి విముక్తి చెందాలంటే ఓటు చీలకుండా టిడిపి, జనసేన కార్యకర్తలు రానున్న ఎన్నికల్లో సమిష్టి కృషి చేయాలి అన్నారు. రాష్ట్రంలో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి క్షేత్రస్థాయిలో ముందుకు పోవాలన్నారు. సైద్ధాంతికంగా, పార్టీ పరంగా కలిసి పనిచేయడం ద్వారా రాజకీయాల్లో కొత్త వరవడి సృష్టించవచ్చు అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు అహ్మద్ ఖాన్, బండ్లమూడి బాబురావు, మై ల .వెంకటరామరాజు, మైనేని మురళీకృష్ణ, షేక్ మొహద్దీన్, బొర్రు రామారావు, కాకుల సాంబశివ రావు, తోటకూర నరేష్, మాదల వెంకటేశ్వరరావు, బ్రహ్మారెడ్డి, పూర్ణచంద్రరావు, వంశీ, వెంకట్రావు, తోటకూర నరేష్ జనసేన నాయకులు షేక్ కరీముల్లా, చందు శ్రీరాములు, అప్పారావు, ఎర్రసాని నాగభూషణం, రాజేష్, నాగబాబు, రుక్మిణి, లతోపాటు పెదకాకాని చేబ్రోలు పొన్నూరు మండల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ,మండల , జనసేన పార్టీ మండల నేతలు, వివిధ విభాగాల సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ విద్యాసంస్థల్లో ఘనంగా బాలల దినోత్సవం



గుంటూరు, మేజర్ న్యూస్ : స్థానిక అమరావతి రోడ్డు భారత పేట లోని సెయింట్ ఆన్స ఇంగ్లీష్ మీడియం స్కూల్, బాలికల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కులందై ట్రీజా మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా ప్రతి విద్యార్థి చాచా నెహ్రూ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భావి భారత పౌరులుగా ఉండటం కోసం కృషి దీక్ష పట్టుదలను అలవర్చుకోవాలని కోరారు. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని తద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించవచ్చని అన్నారు. బాల బాలికలు ప్రశ్నించే తత్వాన్ని, సృజనాత్మకను పెంపొందించుకోవాలని ఆమె అన్నారు. సమయపాలన పాటిస్తూ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని కోరారు. అప్ప జెప్పె పద్ధతికి స్వస్తి పలికి ప్రతి విద్యార్థి క్షుణ్ణంగా అంశాన్ని అవగాహన చేసుకోవాలని కోరారు. సెల్ ఫోన్లు దుర్వినియోగ పరుచుకోకూ డదన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శిం చిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. అనంతరం వివిధ ఆటల పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ యలమంద, ఉపాధ్యా యులు, అధ్యాపకులు ఇతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# వైసీపీ సభలకు హాజరు కావాలని అధికారులు బెదిరించడం దారుణం

### తెలుగుదేశం పార్టీ నేతల ఆగ్రహం



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పొన్నూరు లో బుధవారం జరిగే వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్రకు స్పందన శూన్యమని ఎలాగైనా ప్రజలను తరలించి వారి పార్టీకి ప్రజల్లో చిత్తశుద్ధి ఉందని చుపించుకోవడానికి వైసీపీ నాయకులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని,ప్రభుతోద్యోగులను సైతం ప్రయోగించి ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాదల వెంకటేశ్వర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు .ప్రజాక్షేత్రం లో ఇలాంటి చవకబారు పనులకు తావు లేదని ఆయన అన్నారు. తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు మాట్లాడుతూ మంచిపనులు చేస్తే ప్రజలు తరలి వస్తారని మేము ప్రతిపక్షం లో ఉన్నప్పటికీ మా కార్యక్రమాలకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారని ఆ అవకాశం వైసీపీ కి లేదని అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ పొన్నూరు పట్టణంలో వైసీపీ చరిత్ర హీనులుగా మిగిలిపోయారని ధ్వజమెత్తారు. మీటింగులు ప్రజలను బెదిరించి తరలించే స్థాయికి వైసీపీ దిగిపోయింది ఆయన అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రోడ్లు అంతంత మాత్రంగా ఉంటే ఆ రోడ్లకు తూట్లు పొడిచి ఈరోజు వైసీపీ వారు రోడ్లను మరింత నాశనం చేశారని అహ్మద్ ఖాన్ విమర్శించారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు మాట్లాడుతూ వైసీపీ సభలకు రాకపోతే ప్రభుత్వ పథకాలు రాకుండా ఆపుతామని బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ప్రభుత్వాధికారులని వైసీపీ నాయకులు కాదని గుర్తుంచుకోవాలని ఆయన అధికారులను దుయ్యబట్టారు. కార్యకర్తలు పార్టీ నాయకులు తానికొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం లోని పై అధికారుల నుండి కింది స్థాయి అధికారుల వరకు పాలన గాలికి వదిలేసి జనసమీకరణకు సమయం కేటాయించారని తప్పు బట్టారు. అంతంత మాత్రంగా ఉన్న రోడ్లను మరింత నాశనం చేసిన వైసీపీ కి ఆ పార్టీ సహకరించిన అధికారులు త్వరలో తగిన మూల్యం చెల్లించుకుంటారు అని ఆయన హెచ్చరించారు.

## ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి



యద్లపాడు,మేజర్ న్యూస్: మండలం లోని వంకాయల పాడు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం వైఏపీ నీడ్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్సిపి శ్రేణులు పాల్గొన్నారు ముందుగా ఎంపీపీ పిడతల ఝాన్సీ అధికారులు కలిసి ప్రజా సంక్షేమ పథకాల వివరాలను తెలిపే బోర్డును ఆవిష్కరించారు.అనంతరం సచివాలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా గత నాలుగేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన వివిధ పథకాలు అభివృద్ధి పనుల వివరాల ను వారు వివరించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారాజు అధ్యక్షత వహించిన కార్యక్ర మంలో వైసిపి మండల అధ్యక్షులు ఘంటా శంకర్, జె ఎస్ కే మండల కన్వీనర్ రాచమంటి చింతారా వు,జడ్పిటిసి ముక్తా వాసు, ఎంపీటీసీలు షేక్ నాజుల, బింజు బుల్ల య్య, బుజ్జి, రవి ,హుస్సేన్ , ఆలోకం వెంక ట లక్ష్మీనా రాయణ ,చాగంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ



వినుకొండ మేజర్ న్యూస్ : "బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన ప్రజా రంజకమైన పథకాలను పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు మంగళవారం 15 వార్డులో యువ నాయకులు యూనిట్ ఇంచార్జ్ షేక్ జానీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచడం జరిగినది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అందించనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిం చారు.ఈ కార్యక్రమానికి పిట్టంబండ ఖాసిం, 15 వార్డు ప్రెసిడెంట్ భక్తుల వెంకట్రావు, బాండ్ టైలర్, బూత్ కన్వీనర్ ఆరే శ్రీరాములు ,మహిళా నాయకు రాలు తుమ్మ వెంకట కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కేబిఆర్ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం 56వ గ్రంథాలయ వారోత్సవాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మి కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్ఞాన సంపద అంతా గ్రంథాలయంలో లభిస్తుందని గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని అన్నారు. హిందీ అధ్యాపకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రంథాలయంలో అక్షర అభ్యాసం నుండి విజ్ఞానవంతమైన పుస్తకములు లభిస్తాయని ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి చెన్నయ్య కళాశాల అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతి చెందిన రైతు రమేష్ కుటుంభాన్ని

# ప్రభుత్వం సత్వరమే ఆదుకోవాలి: కే వి వి ప్రసాద్



పెదకూరపాడు, మేజర్న్యూస్: రాష్ట్రంలో అతివృష్టి అనావృష్టితో పంటను ఆశించే కిటకాలతో రైతు పంటకు పెట్టిన పెట్టుబడి దిగుబడి రాని కారణంగా తెచ్చిన అప్పులు తీర్చలేక ప్రభుత్వ పరంగా బ్యాంకు రుణాలు రైతులకి అందించడంలో లోపభూయిష్టంగా అవటంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు ఆత్మహ త్యలు చేసుకునే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం దురదృష్టకరమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె వి వి ప్రసాద్ అన్నారు . మంగళవారం పెద్దకూరపాడు లో గత మూడు రోజుల క్రితం పంటలకు పెట్టిన పెట్టుబడి రాక అప్పులు పాలై ఆత్మహత్య చేసుకున్న బెల్లంకొండ రమేష్ కుటుంబాన్ని ఆంధ్రప్రదే శ్ రైతు సంఘం ఆంధ్రప్రదేశ్ కౌల్దార్ సంఘం నాయకులు పరామర్శించారు . ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గత నాలుగేళ్లగా పెద్దకూరపాడులో కౌలుకి చేస్తూ ఆత్మహత్య చేసుకున్న వారిలో మూడో వ్యక్తి బెల్లంకొండ రమేష్ అన్నారు. రమేష్ ది చిన్న కుటుంబం ఇద్దరు పిల్లలు భార్య రమేష్ వ్యవసాయాన్ని వృత్తిగా చేసుకొని తొమ్మిది ఎకరాలు కవులు భూమితో పాటు 75 సెంట్లు సొంత భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న రమేష్ ప్రతి సంవత్సరం తెచ్చిన అప్పులు తీర్చలేక ఆశించిన దిగుబడి లేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ఆత్మహత్యలకు పూనుకోక ముందే రైతు మనుగడ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆ వైపున రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో రైతన్నను ఆదుకోవడంలో వైఫల్యం చెందిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమలయ్య మాట్లాడుతూ దేశానికి పట్టడం అన్నం పెట్టే రైతు ఆత్మహత్యల వైపుకి పరుగులు తీసేరైతుల నుఆదుకొవటంలొప్రబుత్వంవైపల్యంచెందిదన్నారు.ముఖ్యం గా రమేష్ కుటుంబానికి 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని వారి పిల్లలని ప్రభుత్వం చొరవ తీసుకొని చదివించాలని జమలయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు భైరా పట్నం రామకృష్ణ పెద్దకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు రైతు సంఘం నాయకులు షేక్ మస్తాన్ వలి కొమ్మలపాటి కోటేశ్వరరావు షేక్ ముంతాజ్ పూర్ణయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో చిల్డ్రన్స్ డే వేడుకలు



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు చిల్డ్రన్స్ డే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వివిధ విభాగాల్లో పరీక్షలు,ఆట పాటల్లో, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ చిన్న తనం నుంచే చదువుతో పాటు ఆటపాటల్లో అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని తెలిపారు. పాఠశాల డైరెక్టర్స్ ,శ్రీధర్ గుప్తా, సదాశివరాజు, హరీష్ చంద్ర, మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మెట్ట మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అని, నెహ్రూ పుట్టినరోజుని జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటారు, ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని, అన్ని విభాగా ల్లోను విద్యార్థులు ముందంజలో ఉండాలని కోరారు. కార్యక్రమం అనంతరం విద్యార్దులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సి పాల్, యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మోసం చేస్తే.. జగనన్న అండగా నిలబడ్డారు: ఎమ్మెల్యే



పెదకూరపాడు మేజర్న్యూస్: 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేస్తే.. ఇవ్వని హామీలు కూడా నెరవేర్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేదలకు అన్ని రకాలుగా అండగా నిలిచారని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అమరావతి మండలం జూపూడిలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా ఇచ్చిన హామీలు మర్చిపోయిన చంద్రబాబు.. ఇప్పుడు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అంటున్నారని విమర్శించారు. టీడీపీ నేతలు గ్రామాలకు వస్తే.. వారిని ప్రశ్నించాలని ప్రజలకు సూచించారు. జగనన్న పాలనలో జూపూడి గ్రామానికి అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా రూ.21 కోట్లకు పైగా అందాయన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా గ్రామంలో 177 మందికి రూ.55 లక్షల బిల్లులను ప్రభుత్వం చెల్లించిందన్నారు. పేదల ఇళ్ల నిర్మాణం కోసం రూ. కోటితో పాటు 159 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చామన్నారు. సచివాలయం, రైతు భరోసా కేంద్రం, సీసీ రోడ్లు, హెల్త్ సెంటర్, నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృదధ్, జలజీవన్ మిషన్ కోసం సుమారు రూ.2 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇవి కాక గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.20 లక్షల నిధులు కూడా వచ్చాయన్నారు. తమ ప్రభుత్వ పాలనలో జూపూడిలో రూ.21 కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఇందులో కనీసం 20 శాతం నిధులు వచ్చినట్టు చూపించగలరా అని ప్రశ్నించారు. పేదలకు మంచి జరగాలంటే మళ్లీ జగనే కావాలనే నినాదంతో ప్రజలు ఓట్లు వేయాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు కూడా జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పేదలకు మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమం అనంతరం జూపూడి గ్రామంలో వైఎస్సార్సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

## జనసేన నియోజకవర్గ సమన్వయకర్తగా తోట రాజా రమేష్

చిలకలూరిపేట, మేజర్న్యూస్: జనసేన పార్టీ నియోజ కవర్గ సమన్వయకర్తగా తోట రాజా రమేష్ ను ఆ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు ఆయనకు బుధవా రం అధిష్టానం నియామక పత్రం అందజేసింది. అలాగే తెలుగుదేశం పార్టీతో నియోజకవర్గ స్థాయి సమావేశాల సమన్వయ కమిటీ బాధ్యులుగా కూడా రాజారమేష్ వ్యవహరిస్తారు..ఉమ్మడి కార్యక్రమాల నిర్వహణకు జనసేన పక్షాన ఆయన రాయబారిగా వుంటారు. ఈ సందర్భంగా రాజారమేష్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ బుధవారం నుండి ఉభయ పక్షాల నియోజకవర్గ సమీక్ష సమావేశాలు నిర్వహించబడతా యన్నారు. 17 నుండి నియోజకవర్గాల్లో ఇంటింటికి జనసేన కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు వున్నారు.

## జనసేన ,తెలుగుదేశం పార్టీల సమన్వయకర్తగా కొంజేటి



వినుకొండ, మేజర్న్యూస్:నియోజకవర్గ జనసేన ,తెలుగుదేశం పార్టీల సమన్వయకర్తగా ఉమ్మడి అధిష్టానం కొంజేటి నాగశ్రీను రాయల్ నియమించిన సందర్భంగా స్థానిక వెల్లటూరు రోడ్డు లోని జనసేన పార్టీ కార్యాలయంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు దృశ్యాలువా, పూలమాలలతో ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాగ శ్రీను మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు తనకు అప్పగించిన బాధ్యతను శక్తి వంచన లేకుండా నిర్వర్తిస్తానని, అదేవిధంగా నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ యొక్క విధివిధానాలు ప్రజలకి వివరిస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో జనసేన ,తెలుగుదేశం పార్టీల జెండాను ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు జనసేన తెలుగుదేశం పార్టీ ల కూటమిని స్వాగతిస్తున్నారని మరో ఆరు నెలల్లో ఈ రావణ పాలనకు చరమగీతం పాడబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క రమణ రావు , వినుకొండ నియోజకవర్గం అధికార ప్రతినిధి పారెళ్ల అభిమన్యు , శావల్యాపురం మండల అధ్యక్షుడు అడపాల అనిల్ కుమార్ , నూజెండ్ల మండల ఉపాధ్యక్షులు రజబాబు ,వినుకొండ మండల ఉపాధ్యక్షులు గండికోట మణికంఠ , వినుకొండ మండల అధ్యక్షుడు సాల్మన్ రాజు పట్టణ అధ్యక్షులు యూసఫ్ పటాన్ తదితరులు పాల్గొన్నారు.

## గీతమ్స్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




వినుకొండ, మేజర్న్యూస్: స్థానిక నరసరావుపేట రోడ్డులోని గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు మంగళవారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ అనుభవించే బాల్యం.. భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం. అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు. అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవంలు జరుపుకుంటారు. అలాగే మనదేశంలోనూ బాలల దినోత్సవం జరుపుకుంటారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటాము. భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. నెహ్రూకు పిల్లలలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారు. భారత తపాళా శాఖ ప్రతి సంవత్సరం ఈ రోజు తపాలా బిళ్ళను విడుదల చేస్తుంది. అని తెలియజేశారు. అనంతరం చిన్నారులు వివిధ రకాల వేషధారణలతో అలరించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

# దళితులను దగా చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం



మంగళగిరి, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని దళిత వర్గాలను జగన్మోహన్ మోహన రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు అన్నారు. మంగళవారం రాత్రి మంగళగిరి పట్టణ 23 వ వార్డు దళితవాడలో గుంటూరు టిడిపి పార్లమెంటు ఎస్సీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి మద్దిరాల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన బాబు షూరిటీ–భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధనుంజయరావు మాట్లాడుతూ 2015–2019 చంద్రబాబు నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా 40 వేల కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అమలు చేసిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ నాలుగు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 33 వేల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితులను దగా చేసిందన్నారు.. ఈ రాష్ట్రంలో మరల అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం వుందన్నారు. అందుకు ప్రజలంతా తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించి బాబు షూటి భవిష్యత్తు గ్యారెంటీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ టిడిపి అధ్యక్షులు నూతక్కి మోహన్ రావు, నియోజవర్గ టిఎన్టియుసి కార్యనిర్వాహక కార్యదర్శి చందోలు కిరణ్, పార్టీ నాయకులు సంకురు నాగభూషణం,దాసరి రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి సివిల్ సర్వెంట్లుగా ఎదగాలి : సాధు నరసింహారెడ్డి

గుంటూరు మేజర్ న్యూస్ : విద్యార్థులు క్రమశిక్షణ, కఠోర్రశ్రమను పెంపొందించుకొని సమాజంలో అత్యంత గౌరవప్రదమైన సివిల్ సర్వెంట్లుగా ఎదగటానికి అత్యున్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని కస్టమ్స్, జిఎస్.టి కమీషనర్ సాధు నరసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పాత గుంటూరులోని యాదవ హైస్కూలు 1988–89 బ్యాచ్ ఈ అవగాహన సదస్సులో నరసింహారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కమిషర్ సాధు నరసింహారెడ్డి మాట్లాడుతూ సివిల్స్ పరీక్షల వివరాలు, పాత పేపర్లు మరియు సివిల్ సర్వీస్‌లో విజయం సాధించే దశలను, పలస్ఫూర్తి దాయకమైన విజయ గాథలను క్లిష్టంగా విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి




మరియు డ్రగ్స్ వాడకానికి విద్యార్థులు ఎలా దూరంగా ఉండాలో కూడా ఈ సదస్సులో కమీషనర్ స్పష్టంగా వెల్లడించారు. మాదక ద్రవ్యాల వాడకాన్ని నిర్మూలించడానికి కస్టమ్స్, కమీషన రేట్ నషాముక్త భారత్' ప్రచారం ద్వారా అనేక చర్యలు తీసుకుంటుందని నరసింహారెడ్డి తెలిపారు. రక్తదా నం ప్రాముఖ్యతను కమీషనర్ వివరిస్తూ తలసేమీ యా పిల్లలు మరియు నిరుపేదల జీవితాలను ఎలా కాపాడుతుందో వివరించారు. అనంతరం రక్తదానా నికి తాము ఎల్లప్పుడూ సిద్ధమని విద్యార్థులు కమీషనర్ కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నరసింహారెడ్డిని ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో జీ.ఎస్.టి అధికారులు గాదె శ్రీనివాసరెడ్డి, మూర్తి, నవీన్, ఈశ్వరరావు, కాకర్ల శ్రీను పాల్గొన్నారు.

# జి జి హెచ్ లోనూతన ఓపికౌంటర్ ప్రారంభం



గుంటూరు వైద్యం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రి అత్యవసర చికిత్స విభాగం లో నూతనంగా నిర్మించిన ఓ పి కౌంటర్, ఇంజక్షన్లు, పిండికట్లు, కాలిన గాయల చికిత్స, ఈ సి జి గదులను జిల్లా జాయింట్ కలెక్టర్ జి రాజకుమారి, డాక్టర్ వైయస్ ఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి రాధికారెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి టి కె రెడ్డి లు ప్రారంభించారు. ఆసుపత్రి లో నూతనంగా రోగుల కోసం ఏర్పాటు చేసిన వివిధ విభాగాలు నిత్యం అందుబాటులో ఉండాలని జె సి రాజకుమారి అన్నారు. ఆసుపత్రి కి వచ్చే పేద రోగులకు వైద్య సేవలు పూర్తి స్థాయిలో అందేవిధం గా శ్రద్ధ తీసుకోవాలని ఆమె తెలిపారు. ఎంతో బాధ తో వచ్చే రోగులకు వెంటనే వైద్యం అందించ చగలిగితే ఎంతో ఊరట లభిస్తోందని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష సమాచార కేంద్రాన్ని ఆమె పరిశీలించారు.. పి హెచ్ సి కేంద్రాల నుంచి వచ్చిన రోగులతో ఆమె మాట్లాడారు. ఆసుపత్రి లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకు న్నారు. వైద్య శిబిరాల నుంచి వచ్చే రోగులకు మరింతగా వైద్య సేవలు అందించి సురక్షితంగా ఇంటికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. శిబిరానికి ప్రతి రోజు 50 మందికి పైగా రోగులు వస్తున్నారని వారందరికి వైద్య పరీక్షలు చేసి వైద్య సేవలు అందిస్తున్నామని జె సి కి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ వివరించారు. అవసరమైతే రోగులను ఆసుపత్రి లో చేర్పించి వైద్యం అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ వై ఎస్ ఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి రాధిక రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి టి కె రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ, సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశ సజని, అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఓటర్ల సహాయ కేంద్రమును ప్రారంభించిన డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్

గుంటూరు, మేజర్ న్యూస్ : సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ ఆధ్వర్యంలో మంగళవార గుంటూరులోని జనచైతన్య వేదిక హాల్లో ఓటర్ల సహాయ కేంద్రాన్ని పూర్వ ఎన్నికల అధికారి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రారంభించి ప్రసంగించారు. ప్రారంభ సభ కు సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ జాయింట్ సెక్రెటరీ వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఓటర్ల అవగాహన కోసం ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004250264 ను ఆవిష్కరించారు. వాట్సాప్ నెంబర్ 8790005577 ను ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల అనుమానాలు నివృత్తి చేసుకోవడానికి, నూతనంగా ఓటర్లుగా నమోదు కావడానికి, అనర్హత ఓట్లను తొలగించుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ను వాట్సాప్ నెంబర్ను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు వినియోగించుకోవాలని




కోరారు. ఈ కార్యక్రమంలో వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ డిసెంబర్ 2, 3 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలింగ్ బూతుల వద్ద ఓట్ల పరిశీలన కార్యక్రమం అధికారికంగా జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాను పరిశీలించి స్వచ్ఛ మైన ఓట్ల జాబితా రూపక ల్పనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర పూర్వ మేయర్ డాక్టర్ జంధ్యాల శం కర్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రా ర్ ప్రొఫెసర్ ఎన్.రంగయ్య, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కే.సత్య నారాయణ,రామ సుబ్బారావు వివిధ ప్రజాసంఘాల స్వచ్ఛ%శీ% ద సంస్థల నేతలు ప్రసంగించారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు మండలంలోని పలు పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లాల్పురం, అడవి తక్కెళ్ళపాడు, నల్లపాడు, ఏటుకూరు, గోరంట్ల, అంకిరెడ్డిపాలెం తదితర పాఠశాలల్లో వేడుకలను జరిపారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

# చలో పొన్నూరును విజయవంతం చేయండి



పెదకాకాని మేజర్ న్యూస్ : పొన్నూరులో బుధవారం జరగనున్న సామాజిక సాధికార బస్సుయాత్ర కార్యక్రమంలో పాల్గొనటానికి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరలిరావాలని అందులో భాగంగా చలో పొన్నూరుకు పిలుపునిస్తున్నట్లు నంబూరు గ్రామ వైసిపి నాయకులు పేర్కొన్నారు సామాజిక సాధికార బస్సుయాత్ర ను విజయవంతం చేయడానికి మంగళవారం నంబూరు గ్రామంలో ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం సాధన కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సంఘీభావంగా పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆధ్వర్యంలో జరగనున్న సామాజిక సాధికార యాత్రలో ప్రతి ఒక్కరు యాత్రలో పాల్గొనాలని కోరారు జిల్లా వక్ఫ్ బోర్డు మెంబర్ నంబూరు సుభాని మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కు చేసిన మేలు ప్రజలకు వివరించడానికి తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రను సమిష్టిగా నాయకులను కార్యకర్తలను ప్రజలను సమన్వయం చేసుకొని విజయవంతం చేయాలని కోరారు పి ఎ సి ఎస్ చైర్మన్ కోటిరెడ్డి మాట్లాడుతూ పెత్తందారులకు పేదలకు జరుగుతున్న పోరాటంలో పేదల పక్షాన నిలబడి వారికి సామాజిక ఆర్థిక సంక్షేమాన్ని అందించడానికి అహర్నిశలు కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని చలో పొన్నూరు కార్యక్రమంలో నంబూరు గ్రామం నుండి వేలాదిగా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు వైయస్సార్ పార్టీ మండల వ్యవసాయ శాఖ అధ్యక్షులు శేషి రెడ్డి మాట్లాడుతూ నంబూరు గ్రామం నుండి సుమారు వెయ్యి మంది పొన్నూరు లో జరిగే సామాజిక సాధికార యాత్రకు తరలి వెళ్తున్నట్లు తెలిపారు.

# బైక్ దొంగను పట్టుకున్న సెక్యూరిటీ

గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్: గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో బైక్ దొంగతనాలకు ప్రయత్నించిన యువకుడ్ని మంగళవారం సెక్యూరిటీ సిబ్బంది పట్టుకున్నారు. అతను ద్విచక్ర వాహనాన్ని చోరీకి ప్రయత్నిస్తున్న సమయంలో బైక్ యజమాని గుర్తించి ప్రశ్నించాడు. పొంతన లేని సమాధానం చెప్పడంతో దొంగగా గుర్తించి సెక్యూరిటీకి సమాచారం అందించాడు.



అక్కడే ఉన్న సెక్యూరిటీ సిబ్బంది, స్థానికులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. విషయం కొత్తపేట పోలీసులకు తెలియచేయడంతో సీఐ అన్వర్ బాషా ఆదేశాల మేరకు సిబ్బంది జిజిహెచ్ కి వెళ్లారు. అగంతకున్ని అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. సంఘటనపై విచారణ చేపట్టినట్లు సిఐ తెలిపారు. బైక్ దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు సిఐ విలేకరులకు తెలిపారు. ఇతను పాత కేసుల్లో ముద్దాయిగా ప్రాథమికంగా పోలీసులు గుర్తించినట్లు సమాచారం.